

# విభారె

## తెలుగు దినపత్రిక

## VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.LL.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 07 సెప్టెంబరు 2021 సంపుటి : 03 సంచిక : 33 పేజీలు : 4 వెల : రూ 3-00

## ట్రిబ్యునల్స్ ఖాళీలు భర్తీ చేయకపోవడంపై 'సుప్రీం' ఆగ్రహం



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రభుత్వం మా నిర్ణయాలను గౌరవించడం లేదని, మా సహనాన్ని పరీక్షించవద్దని సుప్రీంకోర్టు మండిపడింది. దేశవ్యాప్తంగా ఉన్న ట్రిబ్యునల్స్‌లో ఖాళీలు భర్తీ చేయకపోవడంపై, ట్రిబ్యునల్ సంస్కరణల చట్టాన్ని ఆమోదించకపోవడాన్ని దృష్టిలో ఉంచుకుని సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ట్రిబ్యునల్స్‌లో నియామకాలు జరుపకపోవడంపై దాఖలైన పిటిషన్‌ను చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ, జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ ఎల్ నాగేశ్వర్‌రావుతో కూడిన ధర్మాసనం.. సొలిసిటర్ జనరల్ తుషార్‌మెహతాపై ప్రశ్నల వర్షం కురిపించింది. 'ఇప్పటివరకు ఎంత మందిని నియమించారు? కొందరి నియామకాలు ఉన్నాయని చెప్పారు. ఈ నియామకాలు ఎక్కడ ఉన్నాయి? మద్రాస్ బార్ అసోసియేషన్‌లో రద్దు చేసిన నిబంధనలు ట్రిబ్యునల్ చట్టాన్ని పోలి ఉన్నాయి. మీకు ఇచ్చిన సూచనల ప్రకారం ఎందుకు నియామకాలు జరుగలేదు. నియామకాలు జరుపకుండా ప్రభుత్వం ట్రిబ్యునల్‌ను శక్తిహీనంగా మారుస్తున్నది. చాలా ట్రిబ్యునల్స్ మూసివేత దశలో ఉన్నాయి. ఈ పరిస్థితులపై చాలా అసంతృప్తితో ఉన్నాం. ఇప్పుడు మాకు మూడు ఆప్షన్‌లు ఉన్నాయి. మొదటిది చట్టాన్ని నిలిపివేయడం, రెండోది ట్రిబ్యునల్‌ను మూసివేసి వాటి అధికారాలను కోర్టుకు అప్పగించడం, మూడోది మేమే ఆ నియామకాలు చేపట్టడం.. సభ్యుల కొరత కారణంగా ఎన్‌సీఎల్‌టీ, ఎన్‌సీఎల్ఏటీలలో పనులు నిలిచిపోయాయి' అని సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. వీటిపై సమాధాన మిచ్చేందుకు 2-3 రోజుల సమయం కావాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోరడంతో.. విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేస్తున్నట్లు ధర్మాసనం ప్రకటించింది. ఆలోగా నియా మకాలు జరుగుతాయని భావిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఆయన తరపున మరో ఎంపీ అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు.

## మళ్లీ వర్షాకాలం వచ్చేలోగా రోడ్లన్నింటినీ బాగుచేయాలి: సీఎం జగన్

అమరావతి: రోడ్లు, పోర్టులు, ఎయిర్‌పోర్ట్‌ల నిర్మాణంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయ ంలో సోమవారం సమీక్ష చేపట్టారు. ఆర్‌అండ్‌బి, పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖలపై సీఎం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. "అక్టోబరు మాసానికల్లా వర్షాలు తగ్గుముఖం పడతాయి. తర్వాత పనుల కాలం మొదలవు తుంది. ముందుగా రోడ్లను బాగుచేయడంపై దృష్టిపెట్టండి. మళ్లీ వర్షాకాలం వచ్చేలోగా రోడ్లన్నింటినీ బాగుచేయాలి. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత రోడ్లపై ప్రత్యేక దృష్టిపెట్టాం. గత ప్రభుత్వంలో రోడ్లను పూర్తిగా విడిచిపెట్టారు" అని పేర్కొన్నారు."మనం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఏడాదీ వర్షాలు మంచిగా పడ్డాయి. దేవుడి దయవల్ల వర్షాలు బాగా పడ్డం వల్ల రైతులు సంతోషంగా ఉన్నారు. వర్షాలు పడ్డం వల్ల మరోవైపు రోడ్లు కూడా దెబ్బతిన్నాయి. రోడ్లను బాగుచేయ డనికి ఈ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. వనరుల సమీకరణలో అనేక చర్యలు తీసుకుంది. ఒక నిధిని కూడా ఏర్పాటు చేసింది" అని సీఎం జగన్ తెలిపారు. "దురదృష్టవశాత్తూ ఒక్క చంద్రబాబుతోనే కాదు పచ్చమీడియాతో మనం యుద్ధం చేస్తున్నాం. ముఖ్యమంత్రి పీఠంలో చంద్రబాబు లేకపోవడంతో వీరు జీర్ణించుకోలేకపోతున్నారు. అందుకనే ప్రతి విషయంలో వక్రీకరణలు చేస్తున్నారు. ఇవన్నీ ఉన్నాకూడా, నెగెటివ్ ఉద్దేశంతో ప్రచారం చేసినా.. మనం చేయాల్సిన పనులు చేద్దాం. ఈ ప్రచారాన్ని పాజిటివ్‌గా తీసుకుని అడుగులు ముందుకేద్దాం. మనం బాగా పనిచేసి పనులన్నీ పూర్తిచేస్తే... నెగెటివ్ మీడియా ఎన్నిరాసినా ప్రజలు వాటిని గమనిస్తారు. మనం బాగుచేశాక ప్రజలు ప్రయాణించే రోడ్లే దీనికి సాక్ష్యాలుగా నిలబడతాయి" అన్నారు సీఎం జగన్. రోడ్లను బాగుచేయడానికి ఇప్పటికే చాలావరకూ టెండర్లు పిలిచారు. మిగిలిన చోట్ల కూడా ఎక్కడైనా టెండర్లు పిలవకపోతే వెంటనే టెండర్లు పిలవండి. అక్టోబరులో వర్షాలు ముగియగానే పనులు మొదలుపెట్టేలా చర్యలు తీసుకోండి. క్షేత్రస్థాయి నుంచి నివేదికలు తెప్పించుకోండి. మరొకసారి నిశితంగా వాటిని పరిశీలించండి. నివేదికలు ఆధారంగా ఫోకస్ పెట్టి వాటిని బాగుచేయండిసంబంధిత ప్రభుత్వ విభాగాలతో కలిసి కూర్చుని కార్యాచరణచేయాలని సీఎం జగన్ ఆదేశించారు. ఈ సమావేశంలో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి ఎం శంకరనారాయణ, పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ శాఖ మంత్రి మేకపాటి గౌతం రెడ్డి, ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ కె వెంకటరెడ్డి, సీఎస్ ఆదిత్యనాథ్ దాస్, పరిశ్రమలశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వలవెన్, ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి ఎం టీ కృష్ణబాబు, పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ ఎం ఎం నాయక్, ఆర్థికశాఖ కార్యదర్శి ఎన్ గుల్జార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయిలో జేట్యాక్స్.. జిల్లా స్థాయిలో మినిస్టర్ ట్యాక్స్..: అచ్చెన్న



అమరావతి: దేశంలో కొబ్బరికాయ కొట్టి పనులు మొదలు పెడితే.. రాష్ట్రంలో జేఎంఎం ట్యాక్సులు కట్టి పనులు ప్రారంభించాల్సి వస్తోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు విమర్శించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో జేట్యాక్స్.. జిల్లా స్థాయిలో మినిస్టర్ ట్యాక్స్.. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యే ట్యాక్సులు చెల్లిస్తేనే పనులు చేయనిస్తున్నారని అన్నారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్ర రెడ్డి సన్నిహితుడు జయరామిరెడ్డి బరితెగింపులే ఇందుకు నిదర్శనమన్నారు. వారి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. లిక్కర్, ఇసుక, మైనింగ్, రేషన్, పేకాట ద్వారా వచ్చే ఆదాయం సరిపోక ఇప్పుడు కాంట్రాక్టర్లపై పడ్డారని మండిపడ్డారు. రెండేళ్ల కాలంలో వందలాది మంది కాంట్రాక్టర్లు నాయకుల దోపిడీకి భయపడి పోయారన్నారు. జగన్నాద రథ చక్రాలొస్తున్నాయని ప్రజలకు చెప్పి.. వాహనాల చక్రాలు ఊడిపోయేలా పాలన చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వం తీరు ఇలాగే వుంటే..రహదారుల గోతుల్లో మిమ్మల్ని, మీపార్టీని ప్రజలు తొక్కేస్తారని అచ్చెన్నాయుడు అన్నారు.

## ఎస్ఎస్‌సీ బోర్డు ఉద్యోగినుల ఫిర్యాదులపై మహిళా కమిషన్ విచారణ



,విజయవాడ: ఎస్ఎస్‌సీ బోర్డు ఉద్యోగినుల ఫిర్యాదులపై మహిళా కమిషన్ సోమవారం విచారణ చేపట్టింది. ఎస్ఎస్‌సీ బోర్డులో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు తమపై జరుగుతున్నవేధింపులపై కొద్దిరోజుల క్రితం మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. తాజాగా మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ ఆధ్వర్యంలో విచారణ జరిగింది. ఈ సందర్భంగా వాసిరెడ్డి పద్మ మాట్లాడారు. ఎస్ఎస్‌సీ బోర్డులో ఉద్యోగిణులు వేధింపులపై వచ్చిన ఫిర్యాదులపై ఆరోపణల వివరాలతో కూడిన విచారణ నివేదికను త్వరలో అందజేస్తామన్నారు. వెంటనే అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. మహిళా ఉద్యోగులకు తాము ఎప్పుడూ అండగా ఉంటామన్నారు. వివిధ శాఖల ఉద్యోగ బాధ్యతల విషయంలో తాము జోక్యం చేసుకోబోమని కానీ మహిళలపై ఇతర వేధింపుల సంఘటనలను సీరియస్‌గా పరిగణిస్తామని తెలిపారు.

## కోవిడ్ వ్యాక్సినేషన్ డ్రైవ్ 'ఛాంపియన్' హిమాచల్ : మోదీ




న్యూఢిల్లీ: కోవిడ్ వ్యాక్సినేషన్ డ్రైవ్ అమలులో హిమాచల్ ప్రదేశ్ 'ఛాంపియన్'గా నిలిచిందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. అర్హులైన వారందరికీ తొలి డోసు కోవిడ్ వ్యాక్సినేషన్ 100 శాతం ఇచ్చిన రికార్డును హిమాచల్ ప్రదేశ్ సొంతం చేసుకుందని అన్నారు. మూడింట ఒక వంతు మందికి సెకెండ్ డోస్ కూడా పూర్తి చేసిందని అన్నారు. హిమాచల్ ప్రదేశ్ కోవిడ్ వ్యాక్సినేషన్ డ్రైవ్ లబ్ధిదారులతో సోమవారంనాడు జరిపిన వీడియో కాన్ఫరెన్స్‌లో మోదీ మాట్లాడారు."నేను గర్వంగా చెప్పుకునే అవకాశం హిమాచల్ ప్రదేశ్ కల్పించింది. రాష్ట్రం కనీస సౌకర్యాలకు కూడా నోచుకుని పరిస్థితిని నేను స్వయంగా చూసాను. ఇప్పుడు ఎంతో ఎదుగుతోంది. ఇందుకు ప్రభుత్వాన్ని, ఇక్కడి టీమ్స్‌ను అభినందిస్తున్నాను. కొండ ప్రాంత రాష్ట్రంగా లాజిస్టిక్స్, రవాణా, నిల్వ వంటి ఎన్నో అవరోధాలు రాష్ట్రంలో ఉన్నప్పటికీ ప్రభుత్వం ఈ అవరోధాలను అధిగమించిన తీరు శ్లాఘనీయం"అని ముఖ్యమంత్రి జైరాం ఠాకూర్, ఆయన ప్రభుత్వాన్ని ప్రధాని ప్రశంసించారు. హిమాచల్ ప్రదేశ్‌తో పాటు సిక్కిం, దాద్రా నగర్ హవేలి కూడా అర్హులైన వారికి తొలి విడత 100 శాతం వ్యాక్సినేషన్ ఇచ్చాయని, పలు రాష్ట్రాలు కూడా ఈ లక్ష్యానికి చేరువలో ఉన్నాయని చెప్పారు.

## ఏపీ ప్రభుత్వానికి హైకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ

అమరావతి: ఇంటర్మీడియెట్ ఆన్‌లైన్ అడ్మిషన్లలో ఏపీ ప్రభుత్వానికి హైకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ఇంటర్ ఆన్‌లైన్ అడ్మిషన్ల నోటిఫికేషన్‌ను హైకోర్టు కొట్టేసింది. ప్రస్తుత విద్యా సంవత్సరానికి యథావిధిగా అడ్మిషన్లు కొనసాగించాలని న్యాయస్థానం ఆదేశించింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్లను అందరి అభిప్రాయాలు తీసుకొని, ఆన్‌లైన్‌లో నిర్వహించవచ్చని హైకోర్టు సూచించింది. ఈ విద్యా సంవత్సరానికి గతంలో మాదిరిగా అడ్మిషన్లు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. ఇంటర్మీడియెట్‌లో ఆన్‌లైన్ అడ్మిషన్లకు రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 13 నుంచి 23 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. రాష్ట్రంలో ఉన్న ఇంటర్ కళాశాలలన్నింటిలోనూ ఆన్‌లైన్ ప్రవేశాలు ఉంటాయని, ఇందులో రిజర్వేషన్లు వర్తిస్తాయంటూ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కార్యదర్శి రామకృష్ణ ఉత్తర్వులు జారీ చేశారు. తొలివిడత ప్రవేశాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ వివరాలు ఇంటర్ బోర్డు




వెబ్‌సైట్‌లో ఉంటాయన్నారు. దరఖాస్తు ఫీజుగా ఓసీ, బీసీలు రూ.100, మిగతా వర్గాలవా రు రూ.50 చెల్లించాలని పేర్కొన్నారు. రెగ్యులర్, ఒకేషనల్ కోర్సుల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

## చవితి అనుమతులు ఎందుకు నిరాకరించారు

### చంద్రబాబు నాయుడు



అమరావతి తెలుగుదేశం పార్టీ ముఖ్యనేతలతో పార్టీ అధినేత చంద్రబాబునాయుడు సోమవారం నాడు మాట్లాడారు. లేని దిశ చట్టాన్ని ఉన్నట్లుగా జగన్ రెడ్డి ప్రజలను భ్రమింపజేశారు. ప్రభుత్వ డొల్లతనం బయటపడింది. దిశ చట్టం ఎక్కడ ఉందో సమాధానం చెప్పాలి. బాధిత మహిళలకు న్యాయం జరిగేందుకు ఈనెల 9 న నర్సరావుపేటలో నిరసన కార్యక్రమం నిర్వహించాలి. ? వినాయక చవితి పూజలకు ఆంక్షలు ఏవిధంగా పెడతారు? ఇడుపులపాయతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ వర్ధంతికి వర్తించని కోవిడ్ నిబంధనలు వినాయక చవితికి ఏ విధంగా వర్తిస్తాయి? తెలంగాణలో వినాయక పూజలకు అనుమతించగా ఏపీలో ఎందుకు అనుమతి నిరాకరించారు? కోవిడ్ నిబంధనలు పాటిస్తూనే 175 నియోజకవర్గాల్లో ఈ నెల 10వ తేదీన చవితి పూజా కార్యక్రమాలను నిర్వహించాలని తీర్మానం చేయాలి. మత్స్యకారుల ఉనికికి గొడ్డలిపెట్టులా ఉన్న జీవో నెం.217ను వెంటనే రద్దు చేయాలి. విశాఖ మన్యంలో లాటరైట్ ముసుగులో బాక్సైట్ ను జగన్ రెడ్డి అండ్ కో ఇష్టానుసారంగా తవ్వేస్తున్నారు. రాష్ట్రంలో పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఉత్తరాంధ్రలో జొన్నలను కొనుగోలు చేసేవారు లేరు. రాయలసీమలో టమోట, ఉల్లి, బొప్పాయి పంటల్ని కొనడం లేదు. ఎ ం ట రుణాలు, ఎరువులు, పంట బకాయిలు అందక అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.పలు చోట్ల క్రాప్ హాలిడేలు ప్రకటించే పరిస్థితి వుంది. జగన్ రెడ్డి రైతు వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలి. విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారం మోపుతున్నారు. కమీషన్ల కోసం విద్యుత్ ను బయట నుంచి కొనుగోలు చేసి ఆ భారాన్ని ప్రజలపై మోపుతున్నారు. దశలవారీ మద్యపాన నిషేధం అంటూ హామీ ఇచ్చిన జగన్ రెడ్డి.. ప్రజలను మోసం చేశారు. ధరల పెంపుతో పాటు నాసిరకం మద్యంతో ప్రజల ఆరోగ్యాన్ని హరిస్తున్నారు. మద్యంలో ఇప్పటికే రూ.25 వేల కోట్ల కుంభకోణం జరుగుతున్నది. మద్యం అమ్మకాలు ఇంకా పెంచేందుకు నిర్ణయించడం మహిళల మాంగల్యం తెంచే చర్య. దీనిపై మహిళలతో కలిసి ఉద్యమించాలని నిర్ణయించాం. రాష్ట్రంలో రోడ్లు చాలా అధ్వానంగా ఉన్నాయి. రెండేళ్ల పాలనలో ఎక్కడా ఒక్క రోడ్డు వేయలేదు, రోడ్డు సెస్ రూ.1200 కోట్లు ఏమి చేశారు? జగన్ రెడ్డి ఆడలేక మద్దెలోడు అన్నట్లుగా అప్పులపై టీడీపీపై బురద జల్లుతున్నారు. జగన్ రెడ్డి అండ్ కో లూటీ కోసమే అప్పులు చేశారు గాని సంక్షేమం కోసం, కరోనా కోసం కాదు. కరోనా కష్ట కాలంలోనూ పన్నుల పెంపు ద్వారా రూ.75 వేల కోట్లు భారం ప్రజలపై మోపారు. రూ.2 లక్షల కోట్లు అప్పు తెచ్చారు. ఈ నిధులు లూటీ కాబట్టే అభివృద్ధి లేదు. సంక్షేమ పథకాల్లో కోతలు పెడుతున్నారు.

## సీఎం జగన్‌ను కలిసిన నటుడు మంచు మనోజ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సినీ హీరో మంచు మనోజ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ విషయాన్ని మనోజ్ ట్విటర్ వేదికగా పంచుకున్నారు."సీఎం జగన్‌ను కలవడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. భవిష్యత్తు కోసం ఆయన చేస్తున్న ప్రణాళికలు.. ముందుచూపు, దూరదృష్టి నన్ను బాగా ఆకర్షించాయి. రాష్ట్ర అభివృద్ధి పట్ల మీకున్న దార్శనికతకు ముగ్ధుడినయ్యాను. మంచి చేస్తున్న మీలాంటి వ్యక్తికి దేవుడి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని కోరుకుంటున్నా. మీ పరిపాలనకు ఇవే నా శుభాకాంక్షలు " అని ట్వీట్ చేశారు.



# సంపాదకీయం

మంగళవారం 07 సెప్టెంబరు 2021

## ఆర్థిక రంగం... మోదం.. ఖేదం

ఆర్థిక రంగానికి సంబంధించి తాజాగా వెలువడిన వార్తలు ఏక కాలంలో ఆనందాన్ని, అసంతృప్తిని కలిగించేవిగా ఉన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి మూడు మాసాల్లో స్థూల దేశీయాభివృద్ధి పెరుగుదల 20.1 శాతంగా నమోదయింది. అలాగే గడచిన నెల లో ఎగుమతులు 45 శాతం పెరిగాయి. 2019?20 ఆర్థిక సంవత్సరంలో మన స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) రూ.145.69 లక్షల కోట్లు. 73 సంవత్సరాల స్వాతంత్ర్యంలో మనం సాధించిన అభివృద్ధి అది. ఆ 73 ఏళ్ళలో చివరి 29 ఏళ్ళు ఆర్థికాభివృద్ధి సాధనలో చరిత్రాత్మకమైనవి. 1991?-2014 సంవత్సరాల మధ్య మన జీడీపీ నాలుగింతలు పెరిగింది. 2014 నుంచి చాలవరకు స్వయం కృతం. బాహ్య పరిస్థితులు, వాటికి తోడు కొవిడ్ మహమ్మారి మన ఆర్థికాభివృద్ధిని మందగింప చేశాయి.. కనుక మన తక్షణ లక్ష్యం మహమ్మారి పూర్వపు జీడీపీ స్థాయిని అందుకోవడమే. ఈ లక్ష్యం విషయమై తీవ్ర చర్చ జరుగుతోంది. అసలు మహమ్మారి పూర్వపు జీడీపీ స్థాయిని అందుకోవాలన్న అంశంపై చర్చ జరగని ఏకైక వేదిక పార్లమెంటు మాత్రమే. దేశ ఆర్థిక వ్యవస్థ ఒక సమతౌల్య స్థితిలో ఉందని ఆర్బీఐ ద్రవ్య విధాన ప్రకటన ఉద్ఘాటించింది. ప్రమాద ఘంటికలు మోగించలేదు. అలా అని భవిష్యత్తుపై భరోసానూ కల్పించ లేదు. ఈ రెండు కర్తవ్యాలలోనూ ఆ ప్రకటన విఫలమయింది. దేశ ఆర్థిక వాస్తవాల గురించి విస్పష్టంగా, కుండ బద్దలు గొట్టిన విధంగా మాట్లాడక పోతే ఎలా? దేశ ద్రవ్య నిల్వలను సమృద్ధంగా ఉంచడం, ధరలు నిలకడగా ఉండేలా చేయడంలో ఆర్బీఐ ది బృహత్తర పాత్ర. మరి తన బాధ్యతను ఆర్బీఐ చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్నదా? కొవిడ్ తీవ్రత వల్లనూ, పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి అమల్లో అవకతవకలు వంటి కేంద్ర ప్రభుత్వ తప్పుడు నిర్ణయాల కారణంగానూ దేశ ఆర్థిక రంగం కనీవినీ ఎరుగని అధమ స్థాయికి కూరుకుపోయిందన్న ఆందోళన నేపథ్యంలో ఈ రెండు సమాచారాలు కొత్త ఆశలు కలిగించేవిగా ఉన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక వృద్ధిని చూపి ప్రభుత్వ వర్గాలు జబ్బలు చరుచుకుంటున్నాయి. ఇది ఎన్‌డిఎ ప్రభుత్వ ఘన విజయమని చెప్పుకుంటున్నాయి. గత ఏడాది పాతాళాన్ని తాకిన వృద్ధి ఊహించినట్టే ఆంగ్ల ఎ అక్షరం మాదిరిగా తిరిగి విశేషంగా పుంజుకుంటున్నదనే వ్యాఖ్యానాలు వినవస్తున్నాయి. దేశంలో కరోనా మొదటిసారి విజృంభించి జాతీయ స్థాయి కఠిన లాక్‌డౌన్ అమల్లోకి వచ్చిన గత ఆర్థిక సంవత్సరం తొలి మూడు మాసాల జిడిపి పెరగడానికి బదులు 24.4 శాతం తరుగుదల ను రికార్డు చేసింది.దానితో పోల్చినప్పుడు ఈ ఏడాది తొలి త్రైమాసికం పెరుగుదల గణనీయమైనదే. అదే సమయంలో అంతకు ముందరి (2019- 20) ఆర్థిక సంవత్సరం మొదటి మూడు మాసాల కాలంలో సాధించిన ప్రగతితో పోల్చుకుంటే ఈ ఏడాది అదే కాలంలో వృద్ధి కనీసం 7 శాతం తక్కువని రుజువవుతున్నది. అందుచేత కరోనాకు ముందున్న స్థితికి దేశ ఆర్థిక వ్యవస్థ ఇంకా పూర్తిగా కోలుకోవలసి ఉన్నది. ఈ ఆర్థిక సంవత్సరం తొలి మూడు మాసాల విశేష వృద్ధికి ఎప్పటి మాదిరిగానే వ్యవసాయ, తయారీ రంగాల వికాసమే మూలకారణం. కొవిడ్ రెండవ వేవ్ విజృంభించిన ఈ కాలంలో స్థానిక లాక్‌డౌన్లు అమల్లో ఉన్నప్పటికీ తయారీ రంగం 49.6 శాతం వృద్ధిని చవిచూడడం విశేషమేనని నిపుణులు భావిస్తున్నారు. అలాగే గతంతో పోల్చుకుంటే దేశంలో వినియోగం ఈ కాలంలో చెప్పుకోదగినంతగా పెరగడం, ఎగుమతులు వృద్ధి చెందడం కూడా ఈ ఏడాది తొలి త్రైమాసికం జిడిపి విశేష వికాసానికి తోడ్పడ్డాయని బోధపడుతున్నది. గడిచిన నెల (ఆగస్టు) లో ఎగుమతులు 45 శాతం పెరగడం విశేషమే. ఇది గత ఏడాది ఆగస్టులో రికార్డు అయిన దాని కంటే 45.1 శాతం అధికం కాగా, అంతకు ముందటి ఏడాది (2019) ఆగస్టులో సాధించిన వృద్ధి కంటే 27.5 శాతం ఎక్కువ కావడం హర్షదాయం. దేశ వాణిజ్య లోటు గత నాలుగు మాసాల కాలం లో ఎప్పుడూ లేనంత అత్యధికంగా నమోదయింది. బంగారం దిగుమతులు అపరిమిత స్థాయిలో పెరగడం వల్లనే ఈ వాణిజ్య లోటు సంభవించిందని చెబుతున్నారు. 2020 ఆగస్టు నెలలోని బంగారం దిగుమతుల కంటే ఈ ఏడాది అదే నెలలోని దిగుమతులు 82.22 శాతం అధికం. 2020 ఆగస్టులో 3.7 బిలియన్ డాలర్ల విలువైన బంగారాన్ని దిగుమతి చేసుకోగా, ఈ ఏడాది ఆగస్టులో ఈ దిగుమతుల విలువ 6.7 బిలియన్ డాలర్లు. దేశ ఆర్థిక వృద్ధి రేటు పెరుగుదల ప్రయోజనాలు ఎవరికి చేరుతున్నాయోగాని దేశ జనాభాలోని అత్యధిక భాగంగా ఉన్న పేద, మధ్య తరగతి ప్రజలకు మాత్రం అణుమాత్రమైనా, అవంతైనా చెందడం లేదు. ఇది అందరి కళ్లముందున్న చేదు సత్యమే. ప్రభుత్వ రంగంలో విద్య, వైద్యం ఎంత హీనంగా ఉన్నాయో కొవిడ్ విజృంభణ నేపథ్యంలో నగ్నంగా రుజువైంది. ఆన్‌లైన్ విద్య నిరుపేద, దిగువ మధ్య తరగతి కుటుంబాల పిల్లలకు గగన కుసుమమైపోయింది. కొవిడ్‌లో ప్రాణాలరచేత పట్టుకొని హాహాకారాలు చేసిన మెజారిటీ ప్రజలను తగు రీతిలో ఆదుకోలేక చతికిలపడిన తీరులోనే ప్రభుత్వ వైద్య రంగం దుస్థితి కళ్లకు కట్టింది.కరోనా వరుస లాక్‌డౌన్ల వల్ల, కేంద్ర ప్రభుత్వ సంస్కరణల విధానాల వల్ల జనం ఉద్యోగాలు, ఉపాధులు కోలోడంతో అప్పటికే ఉన్న నిరుద్యోగం మరింత పెరిగిపోయింది. గడిచిన ఆగస్టులో దేశంలో నిరుద్యోగం 8.32 శాతంగా నమోదయింది. దేశ వ్యాప్తంగా మరి 16 లక్షల మంది నిరుద్యోగంలోకి జారిపోయారు. ఉద్యోగాలు, ఉపాధులు కోల్పోయి ఉన్నదీ లేనిదీ అమ్ముకొని బతుకుతున్న సాధారణ జనాన్ని నేరుగా నగదు అందించడం వంటి పథకాలతో ఆదుకుంటే వారి కొనుగోలు శక్తి పెరిగి ఆర్థిక రంగం నిజమైన అభివృద్ధిని సాధిస్తుంది.

# పొత్తులకు లింక్ లు...

విజయవాడ, సెప్టెంబర్ 6, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీతో పొత్తునకు జనసేన పాజిటివ్ గానే రియాక్ట్ అవుతుంది అని అంతా అనుకుంటారు. ఏపీ రాజకీయాల మీద అవగాహన కలిగిన వారు అంతా కూడా ఇలాగే ఆలోచిస్తారు. మరో వైపు పవన్ కళ్యాణ్ కూడా పార్టీని అలా ఉంచి సినిమాలు చకచకా చేసుకుంటున్నారు అంటే దాని అర్ధం ఎన్నికల వేళకు పొత్తులతో ముందుకు సాగవచ్చు అన్న ఎత్తుగడతోనే అని అంటారు. సరే ఇవన్నీ ఇలా ఉన్నా టీడీపీతో జనసేన పొత్తు ఈసారి అంత ఆషామాషీగా కుదరదు అంటున్నారు. దానికి బోలెడు కండిషన్లు అప్లై అవుతాయని కూడా చెబుతున్నారు.చంద్రబాబు అంటే పవన్ కళ్యాణ్ కి ప్రత్యేకమైన అభిమానమని చెబుతున్నారు. చంద్రబాబు మంచి అడ్మినిస్ట్రేటర్ అని వ్యూహకర్త అని పవన్ కళ్యాణ్ ఇప్పటికీ నమ్ముతారు. ఆయన అప్పట్లో ప్రచారంలో అన్న మాట కూడా అదే, బాబుకు అనుభవం ఉంది కాబట్టి ఆయన్ని ఎన్నుకోవాలి అని. రేపటి ఎన్నికల్లో కూడా ఆయన బాబుని చూసే మాత్రమే టీడీపీకి మద్దతు ఇస్తారు అంటున్నారు. అదే సమయంలో లోకేష్ ని మాత్రం సైడ్ చేయాల్సిందే అన్న కండిషన్ ఉంటుందిట. బాబు సీఎం అభ్యర్ధిగా ఉంటేనే జనసేన నుంచి పొత్తు ఉంటుందని కూడా షరతు విధిస్తారు అంటున్నారు.పవన్ కళ్యాణ్ ఎపుడూ పాతికేళ్ళ రాజకీయం తనదని చెబుతారు. అందువల్ల ఆయన టార్గెట్ అంతా 2029 అనే అంటారు. అంటే 2024 ఎన్నికల్లో చంద్రబాబుతో పొత్తు పెట్టుకుని టీడీపీని సమర్ధించినా 2029కి మాత్రం జనసేన సొంతంగానే అధికారంలోకి రావాలి అన్నదే పవన్ కళ్యాణ్ ఆలోచనట. అంతదాకా బలం పుంజుకుని నిలబడడానికే ఈ పొత్తుల ఎత్తులు అంటున్నారు. అంటే టీడీపీతో పొత్తుల సందర్భంగా పెద్ద ఎత్తున సీట్లు డిమాండ్ చేయడం, గెలిచిన తరువాత ప్రభుత్వంలో చేరి కీలక మంత్రిత్వ శాఖలను తీసుకోవడం ద్వారా జనసేన తన అధికార రాజకీయాన్ని మొదలుపెడుతుంది అంటున్నారు. అదే సమయంలో టీడీపీలో లోకేష్ వారసత్వాన్ని ముందుకు తెచ్చి బాబు సైడ్ అవుతాను అంటే మాత్రం జనసేనకు అది ఎంతమాత్రం

ఇష్టం ఉండదు అంటున్నారు.ఇక పవన్ కళ్యాణ్ కానీ జనసైనికులు కానీ అంచనా వేసేది ఏంటి అంటే ఫ్యూచర్ లో వైసీపీతోనే తమకు పోటీ అని. టీడీపీకి ఒక్క చాన్స్ ఇస్తే గిస్తే అది 2024లో మాత్రమే అని కూడా అంటున్నారు. ఇక 2029 నాటికి జగన్ తోనే తాము పోటీ పడతామని, అప్పటికి టీడీపీ ఉనికి కూడా ఇబ్బందులో పడుతుంది అని కూడా భావిస్తున్నారు. అలా పడాలి అని కూడా కోరుకుంటున్నారు. ఒక రాజకీయ పార్టీగా అలా కోరుకోవడం కూడా తప్పుకాదు. ఎందుకంటే ఎప్పటికైనా పవన్ కళ్యాణ్ సీఎం అవాలి కాబట్టి. మరి చంద్రబాబు కనుక తన కుమారుడి కోసమే రేపటి వేళ రాజకీయం చేస్తే జనసేన నుంచే తొలి వ్యతిరేకత వస్తుంది అని కూడా చెబుతున్నారు. మొత్తానికి ఈసారి పవన్ తమ్ముడు అంత ఈజీగా బాబుతో చేతులు కలపరు అన్నదే రాజకీయ వర్గాలలో టాక్.

# డెంగ్యూ టెన్షన్...



శ్రీకాకుళం, సెప్టెంబర్ 6, (న్యూస్ పల్స్)అసలే కరోనా ఎఫెక్ట్‌తో జనాలు వణికిపోతున్నారు. ఆస్పత్రుల చుట్టూ తిరిగుతూ.. పడరాని పాట్లు పడ్డారు. ఇప్పుడిప్పుడే పరిస్థితి చక్కబడుతోంది. దేశంలో కరోనా అదుపులో ఉంది. కానీ మరో మహమ్మారి జనాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు మళ్లీ ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. పేషెంట్లతో హాస్పిటల్స్ మళ్లీ నిండిపోతున్నాయి. జ్వరం, దగ్గు, జలుబు, తలనొప్పి, ఒళ్లు నొప్పులతో ఆస్పత్రుల్లో చేరుతున్నారు. ఈ లక్షణాలను చూసి కరోనా పేషెంట్లు అనుకుంటున్నారా? ఇది కరోనా కాదు. సీజన్ ఎఫెక్ట్.. సీజన్‌లో వచ్చే వైరస్ ఫీవర్స్‌తో చాలా మంది రోగులు మంచాన పడుతున్నారు.డెంగ్యూతోపాటు మలేరియా, టైఫాయిడ్ ప్రజలపై ముప్పేట దాడి చేస్తున్నాయ్. గతంలో ఎన్నడూ లేనంతగా విష జర్వాలు విజృంభిస్తున్నాయి. సీజనల్ వ్యాధులు పేట్రేగిపోతుండటంతో రోజురోజుకీ బాధితుల సంఖ్య కూడా అదే స్థాయిలో పెరిగిపోతోంది. దాంతో, ఇప్పటివరకు కోవిడ్ సేవలందించిన ఆస్పత్రులు, వార్డులన్నీ డెంగ్యూ పేషెంట్లతో నిండిపోతున్నాయి. పడకేస్తోన్న పల్లెలు, పట్టణాలు. మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ ముప్పేట దాడి.. వెంటాడుతోన్న కరోనా భయం.డెంగ్యూ లక్షణాలు.. కరోనా సిమ్ టమ్స్ ఒకేలా ఉండటంతో పరిస్థితి మరింత భయానకంగా మారుతోంది. ఏది వైరల్ ఫీవరో.. ఏది కరోనా వ్యాధో అర్థం కాక.. తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు..కర్నూలు జిల్లాలో అధికారికంగా 73 డెంగ్యూ జ్వరాలు నమోదైతే.. అలాంటి లక్షణాలతో 930 మంది చికిత్స తీసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులన్నీ కిటకిటలాడుతున్నాయి. గత ఏడాది అధికారిక లెక్కల ప్రకారం 16 మందికి డెంగ్యూ జ్వరాలు సోకగా ఈ ఏడాది ఇప్పటికే ఐదు రెట్లు పెరిగింది. ఇది కేవలం అధికారిక లెక్కలు మాత్రమే. అనధికారికంగా చాలా ఉన్నాయి. తూర్పు గోదావరి జిల్లాలో పల్లెలు, పట్టణాలు, పడకేశాయి. కాకినాడ, పెద్దాపురం, రాజమహేంద్రవరం, పిఠాపురం, చింతూరు డివిజన్లలో కేసుల తీవ్రత ఎక్కువగా ఉంది. ఇప్పటికే 160కి పైగా కేసులు నమోదయ్యాయి. రాజమండ్రి ప్రభుత్వ ఆస్పత్రికి రోజుకు 20 మంది పేషెంట్లు వస్తున్నట్టు వైద్యులు చెప్తున్నారు.తొమ్మిది మండలాల పరిధిలో విస్తరించిన మన్యం.. ఐదు మున్సిపాలిటీలు.. ఒక కార్పోరేట్.. 13 మేజర్ పంచాయతీలు.. వెయ్యికి పైగా పంచాయతీలు ఉన్న శ్రీకాకుళం జిల్లాలో.. డెంగ్యూ చెలగాటం ఆడుతోంది. ఇటీవల కాలంలో కరోనా మహమ్మారి కట్టడిలో ఊపిరి సలపకుండా అధికారులు పనిచేశారు. ఇంతలోనే డెంగ్యూ విరుచుకుపడటంతో.. జిల్లా అధికారులకు సవాల్‌గా మారింది. మిగిలిన జిల్లాల్లోనూ దాదుపు ఇలాంటి పరిస్థితులే ఉన్నాయి. రోగులతో ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. రోగులకు ప్లేట్‌లెట్స్ అందించడానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. సో.. అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# వినాయకచవితి.. సంగతేంటీ



కర్నూలు, సెప్టెంబర్ 6, (న్యూస్ పల్స్)మరో 3 రోజులు.. ! ఆ తర్వాత 9 రోజులు వైభవంగా జరిగే గణపతి నవరాత్రులు. ఇంతకీ ఆ వేడుకలు చెయ్యాలా వద్దా. ! ఏపీని రాజకీయంగా కూడా హీటెక్కిస్తున్న టాపిక్ ఇది. దేశంలో థర్డ్ వేవ్ భయాలు ఉన్న నేపథ్యంలో లేకపోతేనే బెటర్ అన్నది అటు ఏపీలో ప్రభుత్వం, ఎందుకు చెయ్యొద్దంటోంది బీజేపీ. ఈ ఫెస్టివల్ ఫైట్‌లో ఎవరి దారేంటి.. ఎవరి వెర్షన్ ఏంటన్న లోతుల్లోకి వెళ్తే.. వినాయక చవితి అంటే దేశమంతా ఓ పెద్ద పండగ. లక్షల్లో మంటపాటలు, కోట్ల మంది భక్తుల ఆరాధన. 9 రోజుల తర్వాత ఇక ఆ నిమజ్జనం సందడే వేరు. చెప్పాలంటే దేశమంతా ఈ పండుగ కోసం ఎదురుచూస్తుంది. కానీ కరోనా విజృంభిస్తున్న వేళ.. రెండేళ్లుగా పండుగా పబ్బం లేకుండా పోయింది.ఈ సారైనా పండుగ జరిగే బాగుండన్నది అందరి ఆలోచన. కానీ.. థర్డ్ వేవ్ ఉన్న నేపథ్యంలో మనం జాగ్రత్తగా ఉండాలి కాబట్టి వదిలేయాలా.. లేదంటే భయం లేకుండా పండుగ చేసేసుకోవాలా.. అదీ కాదంటే జాగ్రత్తలు పాటిస్తూ చేసుకోవచ్చా.. ! ఈ మూడు రకాల ప్రశ్నల నడుమ ఏపీలో ఓ వివాదం రాజుకుంది. ఏపీ ప్రభుత్వానికి ఒక్కడి వైద్య ఆరోగ్యశాఖ ఓ రిపోర్ట్ ఇచ్చింది. కరోనా మళ్లీ పుంజుకుంటున్న నేపథ్యంలో మనం జాగ్రత్తగా ఉండాలని. ప్రత్యేకించి పండుగల సీజన్‌పై ఇచ్చిన రిపోర్ట్‌పై సీఎం జగన్ కూడా సమీక్ష జరిపి కొన్ని ఆదేశాలు ఇచ్చారు. ఆ ఆదేశాలపైనే ఏపీ బీజేపీ రుసరుసలాడుతోంది.ఏపీలో రాత్రి 11 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకూ కర్ఫ్యూ కంటిన్యూ అవుతుంది. సో.. ఈసారి వినాయక చవితి ఇళ్లపై పరిమితం చేద్దాం. పబ్లిక్ స్థలాల్లో వేడుకలు వద్దు. మంటలకు నో పర్మిషన్. నిమజ్జనాలుంటాయి గానీ, ఊరేగింపులకు పర్మిషన్ లేదు. వైద్య ఆరోగ్యశాఖ సూచనలు కచ్చితంగా అమలు చెయ్యాల్సిందే ! ఈ ఆదేశాలపైనే ఏపీ బీజేపీ కొన్ని ప్రశ్నలు వేస్తోంది. ఎవరికీ, ఏ పండుగకూ లేని ఆంక్షలు పండుగలపై ఎందుకు? స్కూళ్లు కూడా తెరిచారు.. పిల్లల్ని పంపిస్తున్నారు. ఈ మధ్య వర్ధంతి కార్యక్రమాలూ చేశారు. గుడ్ ఫ్రైడే, మొహరం కూడా నిర్వహించారు. ప్రజారోగ్యం మాకూ ముఖ్యమే. అందుకే కరోనా ఆంక్షలు పాటిస్తూనే పండుగ చేస్తాం పర్మిషన్ ఇవ్వమంటోంది ఏపీ బీజేపీ.వేడుకలపై ఆంక్షలకు సంబంధించి ఏపీ బీజేపీ నేత సత్యకుమార్ సైతం విరుచుకుపడ్డారు. కాగా, వినాయకచవితికి ఆంక్షలెందుకు అన్న బీజేపీ ప్రశ్నలపై ఏపీ ప్రభుత్వం చూపిస్తున్న సమాధానం కేంద్రాన్నే. కొవిడ్ నేపథ్యంలో సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారమే నిబంధనలు ఉన్నాయంటోంది ప్రభుత్వం. ఆగస్టు 28న కేంద్రం నుంచి కొన్ని ఉత్తర్వులు వచ్చాయి. అందులో పేరా నెంబర్ 4లో పండుగలకు సంబంధించిన మార్గదర్శకాలున్నాయి. దాని ప్రకారం చూస్తే ఒకటి, పండుగల వేళ జాగ్రత్తలు అవసరం. రెండు జనం గుమిగూడే కార్యక్రమాలు వద్దు. మూడు.. అవసరం అయితే లోకల్‌గా కూడా నిబంధనలు పెట్టుకోవచ్చు. నాలుగు, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించే వెసులుబాటు కూడా ఉంది. ఐదు.. ఇవన్నీ ఫాలో అవుతూ, టెస్ట్ -ట్రాక్-ట్రీట్-వ్యాక్సినేషనల్ పాలసీని కంటిన్యూ చెయ్యాలి అని.!

# పెరుగుతున్న జూనియర్ డిమాండ్

కాకినాడ సెప్టెంబర్ 6, (న్యూస్ పల్స్)రాజకీయాలు సినిమాలు కలగలసిపోయిన కాలమిది. నాలుగు దశాబ్దాలుగా ఏపీలో ఇది కొనసాగుతూనే ఉంది. చిరంజీవి నిన్న పార్టీ పెట్టి కేంద్ర మంత్రి అయ్యారు. ఆ తరువాత తమ్ముడు పవన్ పార్టీ పెట్టి పోటీ చేసి ఓడి మళ్ళీ సినిమాలు అంటున్నారు. అటు రాజకీయం కూడా చేసుకుంటున్నారు. మరి ఈ మధ్యలో సినిమా వాళ్ళకు రాజకీయ బంధాలు చాలానే ఉన్నాయి. స్వయంగా తాత ఎన్టీయార్ పెట్టిన పార్టీ టీడీపీ ఉండడంతో సినిమాలలో ఆయన వారసుడు జూనియర్ ఎన్టీఆర్ పేరు తరచూ పాలిటిక్స్ తో ముడిపెడుతూ వస్తున్నారు. జూనియర్ ఎన్టీఆర్ నోరు తెరచి రాజకీయాల గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోయినా కూడా ఆయన చుట్టూనే రాజకీయం సాగుతూనే ఉంది.ఇక 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ దారుణంగా ఓడాక టీడీపీలో జూనియర్ ఎన్టీఆర్ జపం ఎక్కువైంది. అయితే ఇది ఒక వర్గం నుంచి వస్తున్న డిమాండ్ మాత్రమే. అలా సీనియర్ నేత, మాజీ మంత్రి గోరంట్ల బుచ్చయ్యచౌదరి కూడా ఆరు నెలల క్రితం పార్టీ ఆవిర్భావ దినోత్సాల వేళ జూనియర్ ఎన్టీయార్ పార్టీ పగ్గాలు చేపట్టి ముందుకు నడిపించాలని గట్టిగా కోరుకున్నారు. టీడీపీకి ఆయన అవసరం ఇపుడు చాలానే ఉందని కూడా గోరంట్ల అభిప్రాయపడ్డారు. ఆ కామెంట్స్ టీడీపీ హై కమాండ్ కి ఎక్కడ తగలాలో అక్కడే తగలాలి. నాటి నుంచే గోరంట్లకు టార్చర్ ఎక్కువైందిట. అది చివరికి ఆయన రాజీనామా చేయడానికి సిద్ధమవ్వడానికి ఒక కారణంగా తెలుస్తోంది.తెలుగుదేశం పార్టీ ఎవరిది అంటే డౌటే లేదు. నారా ఫ్యామిలీది. అందులో ఎన్టీయార్ సినీ వారసుడు బాలక్రిష్ణ కూడా ఒక సాధారణ సభ్యుడే. ఇక చంద్రబాబుకు ముందు చూపు ఉంది. తెలివి ఉంది. అందుకే తన కొడుకు నారా లోకేష్ కే పగ్గాలు దక్కేలా చాలా ఏళ్ళ నుంచే జాగ్రత్త పడుతూ వస్తున్నారు. అడ్డు వస్తారని పదేళ్ళ క్రితమే జూనియర్ ఎన్టీఆర్ ని దూరం పెట్టేశారు. ఇక టీడీపీ ఓడినా వాడినా కూడా నారా ఫ్యామిలీ సొంతమే తప్ప నందమూరి వైపుగా మళ్ళేది లేదు అన్నది చంద్రబాబు దృఢ సంకల్పం. అందువల్లనే ఆయన కుమారుడినే ప్రోత్సహిస్తున్నారు. సమర్ధుడో, అసమర్ధుడో లోకేష్ కే జై కొట్టాలి. అది సీనియర్ నేతల నుంచి అందరికీ ఒక్కటే హెచ్చరిగా ఉంది మరి.ఇపుడు టీడీపీలో రగులుతున్న గోరంట్ల ఎపిసోడ్ పైకి కనిపించేటంత చిన్నదేమీ కాదు. చంద్రబాబు, లోకేష్ బాబులకే తెలుసు గోరంట్ల పదునెంతో, పవర్ ఎంతో. ఆయన టీడీపీలో ఉంటూ తమ నాయకత్వాన పనిచేస్తూ జూనియర్ ఎన్టీఆర్ అంటూ కలవరిస్తున్నారు. అందుకే ఈ కేసుని చాలా శ్రద్ధగానే తండ్రీ కొడుకులు డీల్ చేస్తున్నారు. దీని పర్యావసానాలు, ఫలితాలు ఏమైనా మొత్తం పార్టీకి ఇదొక వార్నింగ్ లాగానే ఉంటుంది అంటున్నారు. గోరంట్ల కి ఇచ్చే ట్రీట్మెంట్ బట్టి టోటల్ తమ్ముళ్ళు అంతా కూడా జూనియర్ విషయంలో ఇక మీదట పెదవి విప్పకూడదు అంతే. పెదవి దాటి మాట వస్తే పదవులే కాదు, పార్టీకి కూడా దూరమైపోతారు. ఎందుకంటే ఇది నారా వారి పార్టీ. లోకేష్ తరువాత వారసుడూ రెడీగా ఉన్న పార్టీ. అంతే.

# లోకేష్ కు ఇంకా టైముందా...

గుంటూరు, సెప్టెంబర్ 6, (న్యూస్ పల్స్)వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తే కాబోయే సిఎం నారా లోకేష్. చంద్రబాబు తనయుడికి పట్టాభిషేకం చేసి జాతీయ రాజకీయాలపై ఫోకస్ పెడతారు. ఇది పసుపు పార్టీలోని యువజనుల టాక్. ఈ స్లోగన్ మొదలైన నాటి నుంచి టిడిపి పార్టీ సీనియర్ల లో వణుకు మొదలైంది. వచ్చే ఎన్నికల ముందు కానీ ఇదే అజండా తో ముందుకు వెళితే పార్టీ కి అధోగతి తప్పకపోవచ్చన్నది వారి ఆందోళనకు కారణంగా కనిపిస్తుంది. దీనికి చినబాబు లోకేష్ ప్రత్యక్ష ఎన్నికల్లో ఫెయిల్ కావడం ఒక కారణం అయితే ఆయనకు అనుభవలేమి పార్టీని ఏ స్థాయికి చేరుస్తుందో అన్న భయం కూడా తోడౌతుంది. దాంతో కుండబద్దలు కొట్టినట్లు ఈ విషయాన్ని అధినేత ముందు ఉంచేందుకు అంతా వెనుకాడుతున్నారు. పిల్లి మెడ లో గంట ఎవరు కడతారా అని టిడిపి సీనియర్లు కిందా మీదా పడుతున్నారట.రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చాలా కాలంగా అసంతృప్తి నడుమ టిడిపి లో రగిలిపోతున్నారు. ఆయన ఇటీవల రాజీనామా అంటూ హడావిడి చేసింది అధినేతతో పార్టీలో జరుగుతున్న తప్పులను సుదీర్ఘంగా ఎత్తి చూపేందుకే అన్న అంశం తేలిపోయింది. ఆ అవకాశం చంద్రబాబు కల్పించకపోవడంతో గోరంట్ల రాజీనామా అస్త్రం ప్రయోగించి అధిష్టానం దిగి వచ్చేలా చేశారు. దాంతో గోరంట్ల ఫోన్ చేసినా ఎత్తి నిమిషం కూడా మాట్లాడటానికి అవకాశం ఇవ్వని చంద్రబాబు 45 నిమిషాలు పార్టీ స్థితిగతులపై సీనియర్ నేతతో చర్చించే అవకాశం ఇవ్వక తప్పింది కాదు. ఆ ఛాన్స్ దొరకడమే ఆలస్యం గోరంట్ల అసలు సంగతి బయట పెట్టేశారు.లోకేష్ పట్టాభిషేకం పక్కన పెట్టండి. మీ తరువాత ఆయన ఎలాగూ పార్టీ పగ్గాలు పట్టుకుంటారు. ఈ లోపు మీరు పక్కకు పోతే ఫ్యాన్ గాలిలో అంతా కొట్టుకుపోతాం. చినబాబు నేర్చుకోవాలిసింది చాలా ఉంది. ఇప్పుడు రిస్క్ లు చేసే సమయం కాదు. అధికారంలో ఉన్నప్పుడు మీకు బాకా ఊది పదవుల్లో వెలిగిన సుజనా చౌదరి, సిఎం రమేష్ వంటివారు మంత్రులు గా వెలగబెట్టినవారు ఇప్పుడు ఎక్కడ అంటూ గోరంట్ల రెచ్చిపోయారని ఆయన సన్నిహితుల సమాచారం.పార్టీ వర్గాలకు తక్షణం ఒక క్లారిటీ కావాలి. మీ నాయకత్వంలోనే 2024 ఎన్నికలకు టిడిపి సమాయత్తం కావాలిసిందే మీరే ముఖ్యమంత్రి అభ్యర్థి గా ఉండాలిసినదే అని తేల్చేశారుట గోరంట్ల. ఈ అంశాలు చంద్రబాబు కు సైతం బాగా నచ్చాయని చినబాబు భావి సిఎం అంటూ పార్టీలో జరుగుతున్న ప్రచారం కాదనలేక, ఔను అనలేక మదన పడుతున్న బాబుకు ప్రస్తుతం బుచ్చయ్య వివాదం అన్ని రకాలుగా పనికొచ్చేదే అయ్యిందంటున్నారు. దాంతో వచ్చే ఎన్నికల్లో జగన్ సేనను ఢీ కొట్టే సేనాని తానేనని చంద్రబాబు చెప్పక చెప్పేశారని తెలుస్తుంది.



# చంద్రబాబు వ్యూహాత్మక మౌనం

విజయవాడ, సెప్టెంబర్ 6, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు.. రాజకీయ వ్యూహాత్మక మౌనాన్ని కొనసాగిస్తున్నారా? పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లే క్రమంలో.. ఆయన సరికొత్త ఆలోచనలు చేస్తున్నారా? సరికొత్త గేమ్ ప్లాన్ తో బరిలోకి దిగబోతున్నారా? ఈ ప్రశ్నలకు.. ఆయన వ్యవహారశైలి అవుననే సమాధానం చెబుతోంది. సందర్భానుసారం మాట్లాడ్డం.. ముఖ్యమైన విషయాలపై ట్వీట్లు చేయడం తప్పు.. పెద్దగా హడావుడి చేయకుండా.. ఆయన ఎదురుచూస్తున్న తీరు సైతం.. సరికొత్త వ్యూహాలకు ఆయన పదును పెడుతున్నారన్న అభిప్రాయాన్ని కలిగిస్తోంది. తాజా పరిణామాలను విశ్లేషిస్తే.. చంద్రబాబు 3 ప్రధాన విషయాలపై దృష్టి పెడుతున్నట్టు కనిపిస్తోంది. అందులో ఒకటి రాష్ట్ర అప్పులు. తాను అధికారంలో ఉన్నప్పుడు ఐదేళ్లలో చేసిన అప్పులను ఇప్పటి జగన్ ప్రభుత్వం ఏడాదిలోనే చేసిందంటూ పార్టీ నేతలు ఇప్పటికే విమర్శలు గుప్పిస్తున్నారు. పూర్తి స్థాయి లెక్కలను రెడీ చేసి.. ప్రభుత్వంపై పోరాటానికి ఈ అంశాన్ని ప్రధాన ఆయుధంగా చంద్రబాబు తీసుకునే అవకాశం కనిపిస్తోంది.ఇక రెండోది.. జగన్ పై ఉన్న కేసులు. ఈ విషయం వారం వారం కాస్త సాగదీతగా ముందుకు జరుగుతోంది. అందులోనూ.. నర్సాపురం ఎంపీ రఘురామ కృష్ణరాజు వేసిన జగన్ బెయిల్ రద్దు పిటిషన్ మరింత ఆసక్తిని కలిగిస్తోంది. ఈ అంశంలో తీర్పు రావాల్సిన అవసరం ఉంది. వీటన్నిటిపైనా దృష్టి పెట్టిన చంద్రబాబు.. తర్వాత రాబోయే స్పష్టమైన పరిణామాలను తనకు.. ముఖ్యంగా టీడీపీ మనుగడకు అనుకూలంగా మార్చుకునే పనిలో ఉన్నట్టు సమాచారం. న్యాయ పరమైన విషయాలపై అపరిమితమైన పట్టు ఉన్న చంద్రబాబు.. ఈ విషయాలపై కాస్త ఎక్కువగానే దృష్టి పెడుతున్నట్టుగానూ తెలుస్తోంది. ప్రత్యర్థి దూకుడుకు దీంతోనే ఆయన అడ్డుకట్ట వేసే అవకాశమూ ఉంది.మూడో అంశం. రాష్ట్రంలో దాడులు.. నిరుద్యోగుల సమస్యలు. దిశ చట్టం అమల్లోకి వచ్చినా.. అక్కడక్కడా జరుగుతున్న దాడులను టీడీపీ హైలైట్ చేస్తోంది. లోకేష్ ఈ విషయాన్ని లీడ్ చేస్తున్నారు. ఈ క్రమంలో.. ప్రభుత్వాన్ని విమర్శిస్తూ జనాల్లోకి వెళ్తున్నారు. నిరుద్యోగుల సమస్యపైనా.. టీడీపీ నేతలు కాస్త ఎక్కువగానే కాన్సన్ ట్రేట్ చేస్తున్నారు. రాను రాను ఈ విషయాన్ని సైతం చంద్రబాబు సీరియస్ గా తీసుకుని.. జనాల్లోకి వెళ్లే అవకాశం ఉందని



అంచనా వేస్తున్నారు ఇక చివరి అస్త్రంగా.. తాను కానీ.. లోకేశ్ కానీ.. పాదయాత్ర చేస్తే.. జనాల్లోకి వెళ్లి.. పార్టీకి మళ్లీ క్రేజ్ తీసుకువస్తే ఎలా ఉంటుందని కూడా.. చంద్రబాబు ఆలోచన చేయవచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అదే జరిగితే.. పార్టీ శ్రేణులకు పండగే అని చెప్పవచ్చు. మళ్లీ జనాల్లోకి వేగంగా దూసుకువెళ్లేందుకు అదో అవకాశంగా టీడీపీ హార్డ్ కోర్ ఫ్యాన్స్ సైతం భావించవచ్చు. చూడాలి మరి.. చంద్రబాబు ఆలోచనలు.. అడుగులు ఎలా ఉన్నాయో.

## స్టీల్ ప్లాంట్ వేటుతో ఇద్దరికీ నష్టమే

విశాఖపట్టణం, సెప్టెంబర్ 6, (న్యూస్ పల్స్)విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమం కొనసాగుతుంది. అయితే కేంద్ర ప్రభుత్వం మాత్రం ప్రయివేటీకరణ దిశగానే అడుగులు వేస్తుంది. కానీ అధికార, విపక్ష పార్టీలు మాత్రం ఈ ప్లాంట్ పరిరక్షణ కోసం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు విన్పిస్తున్నాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ఇక సెంటిమెంట్. ఒక నమ్మకం. దీనిని ప్రయివేటీకరిస్తే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి జరిగే నష్టంతో పాటు ఇక్కడ అధికార పార్టీపై కూడా ప్రభావం ఉంటుంది.విశాఖ స్టీల్ ప్లాంట్ ను పరిరక్షించుకోలేక పోయినప్పుడు అధికార పార్టీ వైసీపీకి తిరిగి ఓట్లు అడిగే అర్హత కూడా లేదన్న కామెంట్స్ కార్మికుల నుంచే విన్పిస్తున్నాయి. ముఖ్యమంత్రి జగన్ ఇప్పటికే ప్రధాని మోదీకి లేఖలు రాశారు. ప్రయివేటీకరించవద్దని కోరారు. న్యాయస్థానంలో జరుగుతున్న కేసులో కూడా తాము ప్రయివేటీకరణకు వ్యతిరేకమని రాష్ట్ర ప్రభుత్వం తరుపున అఫడవిట్ దాఖలు చేశారు. అయినా కూడా కార్మికుల్లో అధికార పార్టీపై అసంతృప్తి ఉంది.కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ బలంగా ఉన్నారు. ఆయనను సంఖ్యా పరంగా ఏమీ చేయలేం. కాని రాజ్యసభలో బలహీనంగా ఉండటంతో కీలక బిల్లుల విషయంలో మెలిక పెట్టి విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడాలని కార్మికవర్గాలు కోరుతున్నాయి. ఇప్పటికే కార్మిక సంఘాలు అధికార పార్టీ ఎంపీలను కలసి వివరించాయి. భవిష?యత్ లో బీజేపీకి అవసరమైనప్పుడు మద్దతు ఇవ్వకూడదని కార్మిక సంఘాలు షరతు పెడుతున్నాయి. అధికార పార్టీపై విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు వత్తిడి తెస్తున్నారు.మరోవైపు ప్రతిపక్ష పార్టీ పరిస్థితి కూడా అంతే. సభ్యుల బలం తక్కువగా ఉండటంతో తాము రాజీనామాలు చేస్తామని చెబుతున్నారు. వైసీపీ ఎంపీలు రాజీనామాలు చేస్తే తాము విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం రాజీనామాలు చేస్తామని ప్రకటిస్తున్నారు. అయితే దీనిని రాజకీయ డ్రామాగా కార్మిక సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. మొత్తం విశాఖ స్టీల్ ప్లాంట్ వ్యవహారం భవిష్యత్ లో వైసీసీ, టీడీపీ లకు తలనొప్పిగా మారనుంది.

## చవితి ఉత్సవాలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ధర్నా చేపట్టిన బిజెపి

విజయనగరం సెప్టెంబర్ 6, (న్యూస్ పల్స్)విజయనగరం జిల్లా పార్వతీపురంలో బిజెపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు వినాయక చవితి మండపాలకు ప్రభుత్వం తక్షణమే అనుమతి ఇవ్వాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు గద్దె బాబూరావు ఆధ్వర్యంలో పట్టణంలో గల ఆర్టీసీ కూడలి వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా గద్దె బాబూరావు మాట్లాడుతూ మిగతా మతాలకు లేని ఆంక్షలు కేవలం హిందూ మతానికి మాత్రమే ఎందుకని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు బస్సులు ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు తెరిచినప్పటికి, మిగిలిన మతాలవారు తమ పండుగలు జరుపుకునే అప్పటికీ కేవలం హిందువులకు మాత్రమే ఇట్లాంటి ఆంక్షలు విధించడం దారుణమని ఆయన అన్నారు వందలకొద్ది దేవాలయాలు ధ్వంసం చేసి విగ్రహాలు తల నరికిన, నేటికీ సరైన చర్యలు తీసుకోకపోవడం హిందువుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం అర్థం అవుతుందని ఆయన అన్నారు.అనంతరం సబ్ కలెక్టర్ భావన కు వినతిపత్రం అందించారు.

## ప్రజలు అప్రమత్తంగా వుండాలి

కాకినాడ సెప్టెంబర్ 6, (న్యూస్ పల్స్)బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రానున్న మూడురోజుల పాటు తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షపాత హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.హరికిరణ్ కోరారు. మత్స్యకారులెవరూ సముద్రంలో చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. భారీ వర్షాల వల్ల ఏటువంటి సమస్యలు ఎదురైనా ప్రజలు కలెక్టరేట్, డివిజన్ కేంద్రాలలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలని ఆయన కోరారు. కంట్రోల్ రూమ్ నెంబర్లు - కలెక్టరేట్, కాకినాడ ? 1800-425-3077, ఆర్డిఓ కార్యాలయం కాకినాడ ? 0884-2368100, 8008803208, ఆర్డిఓ కార్యాలయం, అమలాపురం ? 088556-233208, 8008803201, ఆర్డిఓ కార్యాలయం, రామచంద్రాపురం ? 08857-2451566, 9618433012, ఆర్డిఓ కార్యాలయం, పెద్దాపురం ? 9603663327, పిఓ,ఐటిడిఏ, రంపచోడవరం ? 1800-425-2123, సబ్ కలెక్టర్ కార్యాలయం, రంపచోడవరం ? 08864- 243561, 9618433012, సబ్ కలెక్టర్ కార్యలయం, రాజమహేంద్రవరం ? 8008803191, ఆర్డిఓ కార్యాలయం, ఎటపాక - 9491687515

## ఇద్దరు టీడీపీ కార్యకర్తల ఆత్మహత్యాయత్నం

ఒంగోలు సెప్టెంబర్ 6, (న్యూస్ పల్స్)ప్రకాశం జిల్లా లింగసముద్రం పోలీసుల వేదింపులు తాళలేక మొగిలిచర్ల గ్రామానికి చెందిన ఇద్దరూ టిడిపి కార్యకర్తలు పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేసుకున్నారు. రెండు రోజుల క్రితం లింగసముద్రం మండలం మొగిలిచర్ల గ్రామంలో వైసిపి, టిడిపి వర్గాలకు చిన్నపాటి గొడవ జరిగింది అదికాస్త స్థానిక నాయకుల ప్రవేశంతో గొడవ పెద్దదైంది. వైసిపి నాయకుల పిర్యాదుతో పోలీసులు స్థానిక వైసిపికి చెందిన వాళ్ళు టిడిపి వాళ్ళను వేదింపులకు గురి చేస్తున్నారని మొగిలిచర్ల గ్రామస్థులు ఆరోపించారు.. సోమవారం తెల్లవారుజామున శ్రీహరి, రత్తయ్య, అనే టిడిపి కార్యకర్తలు పురుగుల మందు తాగారు.. పరిస్థితి విషమించడంతో ప్రాదమికంగా కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు.. చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కొసం ఒంగోలు రిమ్స్ కు తరలించారు..

## కితలంగిలో జ్వరాలతో బాధపడుతున్న గిరిజనులు

విశాఖపట్నం సెప్టెంబర్ 6, (న్యూస్ పల్స్)అరకులోయ నియోజకవర్గం దుంబ్రిగుడ మండలంలోని కితలంగి గ్రామంలో జ్వరాలతో బాధపడుతున్నరాని టిడిపి అరకు పార్లమెంట్ కోశాధికారి వంతాల నాగేశ్వరరావు తెలిపారు కరోన కాలం కావటం తో జ్వరం వచ్చేస్తే చాలు గిరిజనులు భయాందోళనకు గురవుతున్నారు యావనస్తులు వృద్దులు రోగాన్న పడి యున్నారు రోగులు సుమారు 50మంది ఉన్నరన్నారు శోభ లైకోన్ మాజీ వార్డు మెంబర్ శోభ గాసి శోభ సీతారాం శోభ గురు వంతాల లైకోన్ వంతాల రమణ కొర్ర జిపాలి కొర్ర కమల కొర్ర పెద్దకమల కొర్ర లక్ష్మీ రోగన్న పడి బాధపడుతున్నారు వైద్యులు గ్రామానికి సందర్శించి వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం అందించాలని టిడిపి ఆరకు పార్లమెంట్ కోశాధికారి వంతాల నాగేశ్వరరావు కోరారు

## ఫోటోగ్రాఫర్ల ర్యాలీ

వెంకటగిరి రాష్ట్రంలోని అనంతపురం పట్టణంలో భాష అనే ఫోటోగ్రాఫర్ పై దాడిని ఖండిస్తూ నేడు వెంకటగిరి ఫోటో గ్రాఫర్ ఒవీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లో నిరసన శాంతియుత ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. నెల్లూరు జిల్లా నేడు వెంకటగిరి ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో నిరసన శాంతియుత ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు, పట్టణంలో వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ సభ్యులు ప్రకాష్ మాట్లాడుతూ అనంతపురంలో ఫోటోగ్రాఫర్ పై దాడిని ఖండిస్తూ ఇలాంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులకు కోరారు.

# పవన్ ను ఓడించినందుకు... వాళ్లకు గిఫ్ట్...

విజయవాడ, సెప్టెంబర్ 6, (న్యూస్ పల్స్)వైసీపీ అధికారంలోకి వచ్చి అప్పుడే దాదాపు రెండున్నరేళ్లు కావస్తోంది. వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన ప్రమాణ స్వీకారానికి ముందుగానే రెండున్నరేళ్ల తర్వాత మరోసారి మంత్రివర్గ విస్తరణ ఉంటుందని హింట్ ఇచ్చారు. అందుకనుగుణంగా మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరుపై జగన్ రిపోర్టు తెప్పించుకొని కొత్త క్యాబినెట్ కూర్పుపై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది.పరిస్థితులన్నీ అనుకూలిస్తే దసరా లేదంటే దీపావళి నాటికి ఏపీలో కొత్త క్యాబినెట్ కొలువుదీరడం ఖాయమనే టాక్ విన్పిస్తుంది. ఈనేపథ్యంలో ఆశావహులంతా జగన్మోహన్ రెడ్డిని ప్రసన్నం చేసుకునేందుకు తమవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు ప్రస్తుతం క్యాబినెట్లో ఉన్నవారికి తమ పదవి ఎక్కడ పోతుందననే బెంగపట్టుకున్నట్లు తెలుస్తోంది.గత అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ రెండుచోట్ల పోటీ చేయగా ఒక్కచోట కూడా గెలువలేదు. గాజువాక, భీమవరం రెండుస్థానాల్లో పవన్ కల్యాణ్ ను వైసీపీ అభ్యర్థులు ఓడించారు. విశాఖ జిల్లా గాజువాకలో పవన్ కల్యాణ్ కు 30,905 ఓట్లు రాగా వైసీపీ అభ్యర్థి నాగిరెడ్డికి 34,712 ఓట్లు వచ్చాయి. అదేవిధంగా పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో పవన్ కల్యాణ్ పై వైసీపీ అభ్యర్థి గ్రంథి శ్రీనివాస్ 3,900ఓట్లతో విజయం సాధించాడు.ఈ నేపథ్యంలోనే వీరిద్దరిలో ఒకరికి మంత్రి పదవి దక్కుతుందనే ప్రచారం జోరందుకుంది. ముఖ్యంగా పశ్చిమగోదావరి జిల్లా భీమవరం ఎమ్మెల్యే గ్రంథి శ్రీనివాస్ మంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. టీడీపీకి కంచుకోటగా ఉన్న పశ్చిమగోదావరిలో వైసీపీ గత ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించింది. జిల్లాలోని 15స్థానాల్లో 13 స్థానాల్లో వైసీపీ కైవసం చేసుకుంది. ఈక్రమంలోనే ఈ జిల్లా నుంచి జగన్ క్యాబినెట్లో ముగ్గురికి చోటుదక్కింది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఆళ్ల నానికి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా తానేటి వనితకు, గృహ నిర్మాణ శాఖ మంత్రిగా శ్రీరంగనాథరాజుకు ఛాన్స్ దక్కింది. త్వరలోనే కొత్త మంత్రివర్గం కొలువు దీరనుండటంతో ఈ మంత్రుల పనితీరును సీఎం జగన్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.వీరి పనితీరు ఆధారంగా ఒకరిద్దరికి ఉద్వాసన పలుకుతారని తెలుస్తోంది. ఈ స్థానంలో గ్రంథి శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని ఆయన అనుచరులు డిమాండ్ చేస్తున్నారు. ఆయనకు మంత్రి పదవి

ఇవ్వడం సమంజసమేనని పార్టీ పెద్దలు సైతం ఒప్పుకుంటున్నారట. దీనికితోడు జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికల్లో పవన్ కల్యాణ్ ను ఓడిస్తే మంత్రి పదవి ఇస్తానని గ్రంథి శ్రీనివాస్ కు హామీ ఇచ్చారనే టాక్ విన్పిస్తుంది జగన్ క్యాబినెట్లో గ్రంథి శ్రీనివాస్ కు చోటుదక్కుతుందనే ప్రచారం సాగుతోంది. ఇందుకు తగ్గట్టుగా గ్రంథి శ్రీనివాస్ సైతం జనసేన కార్యకర్తలపై తరుచూ విరుచుకుపడుతున్నారు. తాజాగా జన సైనికులను ఆయన తాలిబన్లతో పోల్చడం దుమారం రేపింది. సీఎం జగన్ దృష్టిలో పడేందుకు ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేశారని తెలుస్తోంది.పవన్ కల్యాణ్ ను ఓడించడం కంటే పెద్ద అచివ్మెంట్ ఏం ఉంటుందని గ్రంథి వర్గం అధిష్టానం ముందు తమ వాదనలు విన్పిస్తోంది. భీమవరంలో జన సైనికులను ఎదుర్కోవాలంటే మంత్రి పదవి ఉండాల్సిందేనని ఆయన వర్గం భావిస్తుందట. ఈ నేపథ్యంలో సీఎం జగన్మోహన్ రెడ్డి గ్రంథి శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇస్తారా? లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.

# వరుస కేసులతో చింతమనేని



ఏలూరు, సెప్టెంబర్ 6, (న్యూస్ పల్స్)టీడీపీ మాజీ ఎమ్మెల్యే చింతమనేనికి జింతాత జిత జిత అవుతోందా? కష్టాలు ఇప్పట్లో తీరేలా లేవా? కేసులపై కేసులు వచ్చి పడుతున్నాయా? ఒకప్పుడు పోలీసులు.. కేసులంటే భయపడని ఈ మాజీ ఎమ్మెల్యే ఇప్పుడు ఖాకీలను చూస్తే వంగి వంగి దండాలు పెడుతున్నారా? ఇంతకీ చింతమనేనిలో మార్పు వచ్చిందా లేక రాజకీయ మార్పులకు అనుగుణంగా ఆయనే ట్యూన్ అయ్యారా?రెండున్నరేళ్లు వెనక్కి వెళ్లితే.. టీడీపీ మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తీరు వేరు. గిట్టనివారు ఎదురు పడినా.. ఆయనకు గిట్టనపని ఎవరు చేసినా చింత నిప్పులు తొక్కేవారు. అందరిముందు అధికారులకు చీవాట్లు పెట్టేవారు. దాంతో ఆయన పేరు చెబితేనే ప్రభుత్వ అధికారులతోపాటు.. పోలీసులు హడలిపోయేవారు. కానీ.. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదని తెలుసుకోవడానికి చింతమనేనికి ఎంతో టైమ్ పట్టలేదు. వైసీపీ అధికారంలోకి వచ్చాక చింతమనేకి జింతాత జిత జిత అయిపోతోంది. కంటిపై కునుకే లేదట.2019 ఎన్నికలకు ముందు చింతమనేనిపై 25 కేసులు ఉంటే.. ఈ రెండున్నరేళ్లలో మరో 25 కేసులు వచ్చి పడ్డాయి. కేసుల్లో హాఫ్ సెంచరీని దాటేశారు ఈ మాజీ ఎమ్మెల్యే. తహశీల్దార్ వనజాక్షిపై దాడి.. ట్రాఫిక్ కానిస్టేబుల్పై రుబాబు.. బెవరేజెస్లో పనిచేస్తున్న ముఠా కార్మికులపై దౌర్జన్యం ఒక ఎత్తు అయితే.. 2019 ఎన్నికల సమయంలో దళితులపై ఆయన చేసిన కామెంట్స్ దుమారం రేపాయి. అప్పట్లో వీటిపై కేసులు నమోదైనా పెద్దగా జంకలేదు ఈ మాజీ ఎమ్మెల్యే. కేసులు లేకపోతే రాజకీయ నాయకుడే కాదన్నట్టుగా చింతమనేని తీరు ఉండేది. అలాంటిది 2019 తర్వాత పెడుతున్న కేసులకు బెంబేలెత్తిపోతున్నారట. ఏకంగా పోలీసులకు దండం పెట్టేస్తున్నారు. ఒకప్పుడు పోలీసులపై కయ్యానికి కాలు దువ్విన చింతమనేని ఇప్పుడు మీకో నమస్కారం మహాప్రభో అంటున్నారట.ఎన్నికల్లో ఓడాక.. దాదాపు 17 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులతోపాటు.. పాత కేసులు కలిపి దాదాపు 66 రోజుల జైలు జీవితం అనుభవించారు చింతమనేని. ఏపీ డీజీపీ మాత్రం చింతమనేనిపై 1995 నుంచి ఇప్పటి వరకు 85 కేసులు ఉన్నాయని వెల్లడించారు. తాజాగా పెరిగిన నిత్యావసరాల ధరలను నిరసిస్తూ విశాఖ ఏజెన్సీలో చింతమనేని ధర్నా చేస్తే.. అక్కడికి వచ్చి అరెస్ట్ చేశారు పోలీసులు. దాంతో ఈ టీడీపీ నేతకు దిమ్మతిరిగి మైండ్ బ్లాంక్ అయిందట. నక్సలైట్ల కంటే పోలీసుల నుంచే తనకు ముప్పు ఉందని కామెంట్స్ పాస్ చేశారు. ఎన్కౌంటర్ చేస్తారేమోనని బెంబేలెత్తిపోయారట. పైగా దెందులూరు నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల్లో మూడు మండలాల పరిధిలోని పోలీస్ స్టేషన్లలో చింతమనేనిపై కేసులు నమోదయ్యాయి. ఇక మిగిలింది ఒక్క పీఎస్సే. అందులో కూడా కేసు కన్ఫామ్ అని టాక్.మొత్తానికి చింతమనేనిపై నమోదవుతున్న కేసులపై వైసీపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటుంటే.. టీడీపీ వర్గాలు కూడా మరో లెక్క వేసుకుంటున్నాయట. అంతా మా మంచికే.. అరెస్టలతో సింపతి వర్కవుట్ అవుతుందని భావిస్తున్నారట తెలుగు తమ్ముళ్లు. అసలాయనకు మాత్రం ఎదురవుతున్న చిక్కులు అర్థం కావడం లేదట. అందుకే ఆయన పోలీసులకు పెడుతున్న దండాలపై సెటర్లు పేలుతున్నాయి.

# కరోనా కాటుకు బలైన వినాయక విగ్రహ తయారీదారులు

ఒంగోలు సెప్టెంబర్ 6, (న్యూస్ పల్స్) కరోనా కల్లోలంలో బలైన బొమ్మల తయారీ దారులు... గుప్పెడు మెతుకుల కోసం పొరుగు రాష్ట్రం నుంచి రాష్ట్రం కానీ రాష్ట్రం వచ్చి అర్థకాలితో బ్రతుకు బండి సాగిస్తున్న వినాయక బొమ్మల తయారీ దారుల కష్టాలు వర్ణనాతీతం... లక్షల పెట్టుబడులు పెట్టి వీధి మండపాలలో పూజలు అందుకోవాల్సిన వినాయకులు తమ షెడ్ లలోనే తమను చూసి నవ్వుతూ ఉంటే జీవత్సవంలా విలవిలలాడుతున్నారు. కరోనా వల్ల రాష్ట్ర ప్రభుత్వం వీధులలో గణేష్ విగ్రహాలకు అనుమతి లేదని చెప్పడంతో గణేష్ తయారీదారులు తల్లడిల్లిపోతున్నారు.. గత ఆరు నెలలుగా లక్షలు వెచ్చించి తయారు చేసిన బొమ్మలు ఎవరు కొనకపోవడంతో వారి పరిస్థితి అగమ్యగోచరంగా తయారయింది....అలాంటి పరిస్థితే ప్రకాశం జిల్లా కొండేపి నియోజకవర్గం కొండపిలో బొమ్మల తయారీ వాళ్లకు ఎదురైంది..కొండేపి చుట్టుపక్కల పల్లెలలో వినాయక బొమ్మలకు వినయక చవితి పండగ సమయంలో భలే గిరాకీ ఉంటుంది..వాటి రూపకల్పనకు రాజస్తాన్ నుండి ఐదు కుటుంబాలు సుమారుగా పది సంవత్సరాల నుండి బొమ్మల రూపకల్పనకు వచ్చారు ..ఈ సంవత్సరం తయారీ కేంద్రంలో సుమారు 250 బొమ్మలు తయారుచేయగా ఇప్పటివరకు ఒక బొమ్మ కూడా అమ్ముడు పోలేదని తయారీదారులు వాపోతున్నారు..సంవత్సరం రానికి పది లక్షల రూపాయలతో వినాయక ప్రతిమలు మూడు అడుగులనుండి పది అడుగుల వరకూ గణేష్ విగ్రహాలు కనులకు విందుగా రంగురంగుల బొమ్మలను తయారు చేస్తారు..

గత రెండు సంవత్సరాల నుంచి కరోనా దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం విగ్రహాలకు అనుమతి ఇవ్వకపోవడంతో సుమారు 20 లక్షల వరకు నష్టం వాటిల్లుతుందని వాపోతున్నారు..రాష్ట్రం కాని రాష్ట్రం వచ్చి లక్షల రూపాయలు అప్పులు తెచ్చి వడ్డీలు కట్టలేక, కరెంట్ బిల్లు, ఇంటి రెంట్ కట్టలేక తయారీదారులు తల్లడిల్లిపోతున్నారు.....ఒక పూట పస్తు ఉండి లాభాలు వస్తాయి, అనుకొంటే కరోనా కారణం గా తమకు అప్పులు మిగిలియాని వాపోతున్నారు...... ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు....

# కోవిడ్ బాధిత గిరిజన విద్యార్థులకు పరామర్శ

నెల్లూరు నెల్లూరు జిల్లా,కోట మండలం, చిట్టేడు గిరిజన బాలుర పాఠశాల మరియు జూనియర్ కళాశాలకు చెందిన 16 మంది విద్యార్థులు కోవిడ్ బారిన పడి, గూడూరులోని ప్రాంతీయ వైద్యశాల నందు చికిత్స పొందుతున్నారు.వీరినిఆంధ్రప్రదేశ్ యానాదుల(గిరిజన)సంక్షేమ సంఘం టీమ్ మరియు ఏపీ యానాది గిరిజన ఉద్యోగుల సంఘం టీమ్ పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా గిరిజన విద్యార్థులకు అందుతున్న వైద్య సేవలను డాక్టర్లని అడిగి తెలుసుకోనడమైనది. విద్యార్థులకు సంబందించి గురుకుల సిబ్బంది తీసుకుంటున్న చర్యలను ప్రిన్సిపాల్ విజయలక్ష్మి నాయకులకు వివరించారు.ప్రస్తుతం విద్యార్థులందరూ కోలుకొంటున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.గిరిజన విద్యార్థులు కోవిడ్ బారినపడిన విషయం తెలుసుకున్న వెంటనే, సకాలంలో చర్యలు తీసుకున్న కలెక్టర్ , గూడూరు శాసన సభ్యులు , గూడూరు ఆర్డీఓ , గురుకులం సెక్రటరీ

**పండ్లు పంపిణీ**

**గిరిజన పిల్లల విషయం లో సహకారం అందించిన వారికి కృతజ్ఞతలు**

**ఆంధ్ర ప్రదేశ్ యానాదుల గిరిజన సంక్షేమ సంఘం**

, ఐటిడిఎ పిఓ , గురుకులం జిల్లా కన్వీనర్ ప్రిన్సిపాల్, ప్రిన్సిపాల్, పి ఎం ఆర్ సి టీమ్ మరియు సిబ్బందికి ప్రత్యేకంగా గిరిజన జాతి తరుపున ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ యానాదుల(గిరిజన)సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెసి పెంచలయ్య,నెల్లూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇండ్ల రవి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు యల్లంపల్లి రమేష్, ఏపీ యానాది ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చేవూరు సుబ్బారావు, చింతపూడి సుధాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బిల్లులో ట్రూఅప్ చార్జీల భారాన్ని రద్దుచేయాలి

నంద్యాల రాష్ట్ర ప్రభుత్వం ట్రూఅప్ ఛార్జీల పేరుతో ప్రజల పైన అదనపు భారం వేయడం తగదని వెంటనే ట్రూఅప్ చార్జీలను రద్దు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో కరెంటు బిల్లులు ధగ్ధం చేయడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఆర్ వి నరసింహారావు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు జిల్లా నాయకులు ఎల్లయ్య, రణధీర్, ఆనీ.ప్ర.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్.ఈశ్వరయ్య, సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్, వీరితో పాటు జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. అనంతరం సిపిఎం

**వామపక్ష పార్టీల డిమాండ్**

జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఆర్ వి నరసింహారావు లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజలపైనా బారాలనువేసే విధంగా వ్యవహరించడం. దుర్మార్గమైన ఆలోచన తో వ్యవహరిస్తున్నారని విమర్శించారు , ప్రజల సంక్షేమం కోసం పాటుపడతానని అధికారంలోకి వచ్చి ప్రజల ను ఇబ్బందులకు గురి చేసే విధంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. యూనిట్ కు ?1.23 పైసల్ ట్రూఅప్ ఛార్జీల పేరుతో విధిస్తున్న భారాన్ని రద్దు చేసుకోవాలని లేనిపక్షంలో ప్రజాఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.

## రోడ్డు బ్రిడ్జి లేక విద్యార్థులు గ్రామస్థులు రాకపోకలు తీవ్ర ఇబ్బందులు

విశాఖపట్నం సెప్టెంబర్ 6, (న్యూస్ పల్స్)అరకువేలి మండలం బస్కి పంచాయతీ బరెంగిబంధ కొత్తకిలోగూడ గ్రామంలో బ్రిడ్జి రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించాలి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు బస్కి పంచాయతీ 12 వ వార్డు సభ్యుల గెమ్మెలి కొండలరావు ఆధ్వర్యంలో గడ్డవద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు ప్రభుత్వం స్థానిక ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం కారణంగా తరతరాలుగా రహదారి సౌకర్యం చూపించ లేక పోయారు వర్షాకాలంలో విద్యార్థులు బడికి వెళ్ళి చదువు కోవాలంటే రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు విద్యార్థుల తల్లిదండ్రులు బిక్కుబిక్కుమంటూ ఉంటున్నారు రైతులు పండించిన పంటలు సంతలో తరలించడానికి రోడ్డు సౌకర్యం లేదని వైద్యం కోసం వెళ్లాలంటే వర్షాకాలంలో గడ్డ పొంగి పొర్లుతూ ఉంటుంది అటువంటి సమయంలో వైద్యం పొందలేక అనేక మంది ఇబ్బందిపడవలసిన పరిస్తితి ఉంది రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారం చేపట్టడం కోసం జగనన్న ప్రభుత్వం వచ్చిన వెంటనే మా సమస్యలు పరిష్కారం చేసి రోడ్డు నిర్మిస్తామని ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు కాకపోగా కనీసం రహదారి సమస్యకు పరిష్కారం చేయలేకపోతున్నారని గ్రామంలో ఉన్న మహిళలు వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఐటీడీఏ అధికారులు జిల్లా కలెక్టర్ రోడ్డు బ్రిడ్జి సమస్య పరిష్కారం చేయాలని ఆందోళన చేపట్టారు సమస్య పరిష్కారం కాని యెడల సచివాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ఆందోళన ఉధృతం చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో 12వ వార్డు మెంబర్ గెమ్మెలి కొండలరావు కన్నయ్య సోములు సుబ్బారావు సీతన్న సింహాద్రి రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే శిల్పచక్రపాణి రెడ్డి

శ్రీశైలం సెప్టెంబర్ 6, (న్యూస్ పల్స్)శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో ఈరోజు సోమవారం 6వ తేదీన శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్నారు ఆలయ గోపురం వద్ద ఈవో లవన్న ఆలయ మర్యాదలతో పూలమాలవేసి వేద పండితులతో ఆశీర్వ మంత్ర వచనాలతో ఆలయంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్నారు ఆలయ ఈవో ూ.లవన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి పులిహోర లడ్డూ ప్రసాదాలను ఎమ్మెల్యే గారికి ఇవ్వడం జరిగింది ఆ తర్వాత సాక్షి గణపతి దర్శనానికి శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ప్రభాకర్ సాక్షి గణపతి స్వామిని దర్శించుకొని అక్కడ ఉన్న భక్తులను జూ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గారి పరిపాలన ఎలా ఉన్నదని అక్కడ ఉన్న భక్తులను అడిగి తెలుసుకున్నారు భక్తులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలన చాలా బాగా ఉన్నదని సకాలంలో వర్షాలు బాగా పడుతున్నాయి పాడి పంటలు సమృద్ధిగా ఉన్నాయని జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఒక్కరికి చాలా బాగా వర్తిస్తుంది అని అక్కడ ఉన్న భక్తులు కొంతమంది ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి గారికి తెలియజేయడం జరిగింది.

## బ్యాంకులోని బంగారం మాయం

గుంటూరు సెప్టెంబర్ 6, (న్యూస్ పల్స్)గుంటూరు జిల్లా బాపట్ల బ్యాంక్ ఆఫ్ బరోడా లో 2కోట్ల రూపాయలు విలువ చేసే బంగారం గల్లంతయింది. ఇదంతా బ్యాంక్ అటెండర్ నిర్వహకమని బ్యాంక్ రీజనల్ మేనేజర్ పట్టణ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసారు. నిందితుడికి సహకరించిన ఇరువురు వ్యక్తులు ను పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న నిందితుని కోసం ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టారు. ఖాతాదారులు భయపడాల్సిన అవసరం లేదని టౌన్ సి ఐ పి కృష్ణయ్య భరోసా ఇచ్చారు. రీజనల్ మేనేజర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ పేర్కొన్నారు....

## చవితి వేడుకలకు అనుమతి కోసం ర్యాలీ

అనంతపురం సెప్టెంబర్ 6, (న్యూస్ పల్స్)వినాయక చవితి వేడుకలకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ హిందూ సురక్ష సేవ సమితి ఆధ్వర్యంలో హిందూపురం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది హిందూ సోదరులు సుగురు ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి అక్కడ నుండి ప్రధాన రహదారి గుండా తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ హిందూ సురక్ష సేవ సమితి వినాయక సేవా సమితి బిజెపి ఆధ్వర్యంలో హిందూ సంప్రదాయాన్ని పరిరక్షించే విధంగా వినాయక చవితి వేడుకలు యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సుగురు ఆంజనేయస్వామి దేవాలయం నుండి వాల్మీకి సర్కిల్ చిన్న మార్కెట్ ఎం యప్ రోడ్డు అంబేద్కర్ సర్కిల్ మీదుగా తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా రాజకీయపరంగా వై ఎస్ ఆర్ సి పి హంగు ఆర్భాటాలు చేయవచ్చు అదే హిందూ పండుగలు చేసుకోవాలంటే కరోనా నిబంధలను అంటూ ఆఖరికి వినాయక ఉత్సవాలు ఇళ్లకే పరిమితం చేసుకోవాలని ఆర్భాటంగా చేయరాదని ప్రభుత్వం చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు హిందూ మనోభావాలు దెబ్బతినే విధంగా హిందూ పండుగలు కూడా జరపరాదని అడ్డుకోవడం ఎవరిచ్చారు మీకు అధికారం అంటూ ప్రభుత్వానికి హెచ్చరించారు హిందూపురం పట్టణంలో ప్రతి ఏడాది నిర్వహించే విధంగా వినాయక చవితి వేడుకలు నిర్వహిస్తామని ఎవరు అడ్డొచ్చినా యధావిధిగా వినాయక ఉత్సవాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు అనంతరం తాసిల్దార్ శ్రీనివాసులకు వినతి పత్రం సమర్పించారు.

## నంద్యాల పట్టణంలో హిందూ దేవాలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

నంద్యాల నంద్యాల పట్టణంలో సోమవారం నాడు హిందూ దేవాలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది . ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వినాయక చవితి ఉత్సవాలను ఇంటికే పరిమితము చేయాలని తెలపడంతో ఈ ర్యాలీ సంతరించుకుంది . బహిరంగ స్థలాల్లో వినాయక మండపాల ను ఏర్పాటు చేయరాదని విధించిన నిబంధనలనీ ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. హిందూ దేవాలయపరిరక్షణ సమితి మరియు రాష్ట్రీయ ధర్మ రక్షా దళ్ ఆధ్వర్యంలో హిందూ బంధువులు పాల్గొని స్థానిక కాళికాంబ దేవస్థానం నుండి గాంధీ చౌక్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు,, ఈ ర్యాలీ లో బీజేపీ నేతలు మేడమురలి ,నరసింహగౌడ్ మరియు బసవరాజు, చంద్రశేఖర్,కట కం నాగదీపు,మెడిశెట్టి కిరణ్,చందా చంద్రమోహన్,జిల్లెళ్ల శ్రీరాములు,రాధాకృష్ణ, రఘు,బలరామ్ మరియు వివిధ క్షేత్ర కార్యకర్తలు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

# విద్యా రంగాన్ని నాశనం చేస్తున్న జగన్ ప్రభుత్వం




ఎమ్మిగనూరు సెప్టెంబర్ 6, ( విభారె) ప్రభుత్వం విద్యారంగాన్ని నాశనం చేస్తు భ్రష్టు పట్టించిన జగన్ ప్రభుత్వం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి డి ఎస్ యు) రాష్ట్ర కార్యదర్శి కె.భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షుడు మహేంద్ర బాబు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలో గాంధీనగర్ లో న్యూడెమోక్రసీ కార్యాలయం నందు తాలూకా స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి తాలూకా అధ్యక్షులు రామకృష్ణ నాయుడు అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యదర్శి కె.భాస్కర్, మహేంద్ర బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటర్,డిగ్రీ చదవాలనుకున్నా విద్యార్థులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఉన్నారు. అడ్మిషన్లు ఆన్లైన్ లో జరుగుతాయా ఆఫ్లైన్లో జరుగుతాయని అని ఆలోచనలో ఉన్నారని ప్రభుత్వం స్పష్టత లేకుండా విద్యార్థి జీవితాలతో చెలగాటమాడుతోందని అన్నారు. ఒకవైపు కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు అక్రమంగా అడ్మిషన్లు పూర్తిగా జరిగాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆన్లైన్ అడ్మిషన్లు అని చెప్తా ఉంది. డిగ్రీ విద్యార్థులకు ఆన్లైన్ లో అడ్మిషన్ చేసుకోవాలని నోటిఫికేషన్ కూడా ఇవ్వలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఒక వైపు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం నాడు నేడు పనుల వల్ల ప్రభుత్వ పాఠశాలలు అద్దాలమేడ లాగా ఉన్నాయని ప్రకటనలకు పరిమితమై ఉందని అన్నారు. కానీ నాడు నేడు పనుల్లో పెద్ద ఎత్తున అవినీతి జరిగింది ప్రభుత్వ పాఠశాలలో నామమాత్రం పనులు చేసి అవినీతి చేశారని రాష్ట్ర వ్యాప్తంగా నాడు నేడు పథకం కేటాయించిన నిధులు పై సమగ్రంగా సిబిఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్నఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్పులు ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.జీవో నెంబర్ 53,54 సమగ్రంగా అమలు చేయాలని అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థలలో చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగాఆందోళనకార్యక్రమాలుచేస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలోతాలూకాఅధ్యక్షుడురామకృష్ణ నాయుడు, నరసింహారెడ్డి, నవీన్, రాజు,సమీర్, కోటకొండ రామ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

**. ఎన్ఎస్యుఐస్పందన ప్రోగ్రాం లో డిఈవో సాయిరాం కు ఫిర్యాదు చేసిన ఎన్ఎస్యుఐ నాయకులు**

ఎమ్మిగనూరు సెప్టెంబర్ 6, ( విభారె) పట్టణంలోని పలు నవోదయ కోచింగ్ సెంటర్ లు విద్యార్థులను మోసం చేస్తూ , పాఠశాలలో ఉండాల్సిన విద్యార్థి నవోదయ కోచింగ్ సెంటర్ లో ఉంటున్నాడని, వీరి అటెండెన్స్ మాత్రం ఆయా పాఠశాలల్లో ఉంటుందని, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం స్పందనలో డిఈవో సాయిరాం కు ఫిర్యాదు చేశారు. కోచింగ్ పేరుతో వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారని, తల్లిదండ్రులకు సీటు ఖచ్చితంగా వస్తుందని మాయమాటలు చెబుతున్నారని, కొంతమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా కోచింగ్ సెంటర్లో ఉంటున్నారని, వీరిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

# కౌతాళం విలేకరి పై పెట్టిన తప్పుడు కేసును ఎత్తివేయాలి




**ఎస్ఐ తీరు మారకపోతే పోరాటాలు ఉధృతం**

**ఏపియుడబ్లుజే అధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు**

**సంఘీభావం తెలిపిన బీజేపీ**

ఎమ్మిగనూరు సెప్టెంబర్ 6, ( విభారె) ఆదోని నియోజకవర్గం కౌతాలం మండల సూర్య ఉదయం విలేకరి ముదకప్ప పై పెట్టిన అక్రమ కేసు ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ ఏపియూడబ్లుజే అధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష చేపట్టారు. సోమవారం కౌతాలం లోని కొత్త బస్టాండ్ వద్ద బాధిత విలేకరి ముదకప్ప తో విలేకరులు నిరహార దీక్షకు కూర్చున్నారు. ఏపియుడబ్లుజే జిల్లా అధ్యక్షులు అంబన్న జిల్లా ఉపాధ్యక్షులు బీ శ్రీనివాస నాయుడు రాష్ట్ర సమితి సభ్యులు భీమన్న తాలూకా అధ్యక్షులు రజాక్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు అనుసంధాన కర్తగా ఉండే విలేకరుల పై కేసు పెట్టడం సరైంది కాదు.అధికార పార్టీ నేతల అక్రమ వ్యాపారాలు ను వెలుగులోకి తెస్తున్నడనే భయంతో వైకాపా నాయకులు ప్రోద్బలంతో ఎస్ఐ కేసు పెట్టడం సిగ్గు చేటు. వేదిస్తున్నాడని మహిళా గ్రామ వాలంటరీ ద్వారా పిర్యాదు చేయించి భయపెట్టాలని చూడటం అవివేకం.వ్యక్తి పై కేసు గా భావించడం లేదని వ్యవస్థను భయపెట్టే కేసు గా భావిస్తున్నాం. కేసు ఉపసంహరించుకావాలని లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చి పోలీస్ స్టేషన్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపియూడబ్లుజే ఆదోని తాలూకా కార్యదర్శి సురేంద్ర సునీల్ ఎమ్మిగనూరు తాలూకా ఉపాధ్యక్షులు రాజా శరత్ తో పాటు ఎమ్మిగనూరు రాజు పెద్దకబురు ఈరన్న కౌతాళం విలేకరులు విజయ్ అరీఫ్ రాజు శెక్షవలి బసవరాజు ,మహమ్మద్ బాష అంజి ఉమేష్ సిద్ధ మంజు పాల్గొన్నారు.సంఘీభావం తెలిపిన బీజేపీ నాయకులు పురుషోత్తమ రెడ్డివిలేకరి పై తప్పుడు కేసును ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరహార దీక్షకు బీజేపీ మంత్రాలయం ఇంఛార్జి హైకోర్టు సీనియర్ న్యాయవాది బీ పురుషోత్తమ రెడ్డి కౌతాలం మండల నాయకుడు రామకృష్ణ లు నిరసన ర్యాలీ చేసి దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. విలేకరి కు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అధికార పార్టీ అక్రమాలను రాస్తే అక్రమ కేసులు పెడితే ఎలా కేసు నమోదు చేస్తారు అని ప్రశ్నించారు.

# విలేఖరి ముదుకప్ప పై భౌతిక దాడులు అమానుషం

**ఏ పి యు డబ్ల్యూ జె అధ్యక్షులుఅరిఫ్ వెంటనే ఎస్ ఐ ను సస్పెండ్ చేయాలి అరిఫ్**




కౌతాళం సెప్టెంబర్ 6, ( విభారె) ప్రభుత్వని కి ప్రజలకు వారధిగా ఉండేది ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేది ఒక్క విలేఖరి అని నేను సగర్వంగా చెబుతా అలాంటి పాత్రికేయులకు ఈరోజు సమాజంలో భౌతిక దాడులు జరుగుతున్నాయి అంటే అమానుషం ఈ లాంటి భౌతిక దాడులు నిర్వహిస్తున్న వారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎపియుడబ్లుజె మండల అధ్యక్షులు అరిఫ్ పేర్కొన్నారు. సోమవారం బిజెపి నాయకత్వం లో ముదుకప్ప పై పెట్టిన కేసులు బయన్దోళనలు గురియైన బిజెపి మద్దతు గా రిలే నిరాహారదీక్ష లో పాల్గొని ప్రసంగించారు.ఏమి ఆశించ కుండా ఎన్నో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేస్తున్న విలేకరులపై బయన్దోళనలు గురిచేయడం అమానుషం అని వెంటనే వారిని సస్పెండ్ చేసి పాత్రికేయులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ నిరసన దీక్షలో బీజేపీ నాయకులు పురుషోత్తం రెడ్డి, రామకృష్ణ, అధ్యక్షులు అంబన్న మరియు తదితరులు పాల్గొన్న వారికి కృతజ్ఞతలు తెలియజేశారు

# దేశవ్యాప్తంగా దళితులపై జరిగే దాడులను అరికట్టాలి : దళిత హక్కుల పోరాట సమితి

**నూతన కమిటీకి గౌరవ అధ్యక్షులుగా కె. ప్రసాద్**




నంద్యాల సెప్టెంబర్ 6, ( విభారె) దేశవ్యాప్తంగా దళితులపై జరుగు దాడులను హరి కట్టలేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అని విమర్శించిన దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సీ మహేష్. నంద్యాల పట్టణంలోని సాయిబాబా నగర్ లో ఉన్న కార్యాలయంలో సోమవారంనాడు నిర్వహించిన దళిత హక్కుల పోరాట సమితి సమావేశం పి సుభాష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సి మహేష్ హాజరైనారు. వారు మాట్లాడుతూ దళితులపై నిత్యం జరుగుతున్న అత్యాచారాలు అవమానాలు వంటి ఘటనపై ఎస్సీ ఎస్టీ చట్టం కింద కేసులు నమోదైన పాలకుల నిర్లక్ష్యం కారణంగా న్యాయం జరగడం లేదు అని అన్నారు. ఎస్సీ ఎస్టీలకు కేటాయించిన సబ్ప్లాన్ నిధులు పక్క దారి పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం నంద్యాల పట్టణ దళిత హక్కుల పోరాట సమితి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. గౌరవాధ్యక్షులు. కె ప్రసాద్ గౌరవసలహాదారులుగాపిసుభాష్.అధ్యక్షులుగా పెంచలయ్య. ఉపాధ్యక్షులుగా టీ మద్దిలేటి. ఎం చిన్న. ప్రధాన కార్యదర్శిగా సీఎం నాగేంద్ర. సహాయ కార్యదర్శులు గా ఎం రవికుమార్ . బి బాల శేషులు కోశాధికారిగా సుబ్బరాయుడు. చిరంజీవి .తో పాటు 11 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు.

# రాష్ట్రంలో పిచ్చి తుగ్లక్ పరిపాలన నడుస్తుంది అంటున్న ప్రజలు తిక్క రెడ్డి



కౌతాళం సెప్టెంబర్ 6, ( విభారె)రాష్ట్రంలో రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి పాలకుర్తి తిక్కరెడ్డి రాష్ట్రంలో ప్రజలకు ఏమి చేయలేదు అని జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర లో అనేక హమీలు ఇచ్చి రైతులను మోసము చేశాడు అని మంత్రాలయం నియోజకవర్గం ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కరెడ్డి గారు అన్నారు వారు కోసిగి మండలంలోని డి బెళగల్ గ్రామంలో సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి గృహ ప్రవేశం కు హాజరై పాలకుర్తి తిక్కరెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు వర్షలు లేక నష్టంలో వున్నారని రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం రైతులకు సక్రమంగా విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో రోడ్డులు సక్రమంగా లేవు అధ్వాన్నంగా వున్నాయి అని పింఛన్లు తొలగించడం పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెరగడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్రంలో తుగ్లక్ పాలన కొనసాగుతుంది అని వారు అన్నారు

# బడుగులను పట్టించుకోరా సారు, ఇచ్చిన వాగ్దానం ఏమైంది దొరగార్లు.

డోన్ సెప్టెంబర్ 6, ( విభారె) :డోన్,ప్రభాకర్ రెడ్డి నగర్, బేడ బుడగ జంగాల కాలనీ, బడుగు బలహీన వర్గమైన సంచార జాతికి చెందిన, బేడ బుడగ జంగాల జాతి వారు ఇక్కడ పరిస్థితు లను అధికారులకు మౌలిక సదుపాయాల విషయమై తెలియపరచగా జూన్ 12 తారీఖ ున కాలనీ సందర్శించిన అధికా రులు మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, మున్సిపల్ కమిషనర్ కె.ఎల్.ఎన్ రెడ్డి, కౌన్సిలర్ వాల్మీకి సుమలత, అధికార పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కాలనీని సందర్శించి తక్షణమే రోడ్డుకు మట్టి వేసి సౌకర్యం కల్పిస్తామని ఆ నీటిలో ఉన్న దోమలు, పందుల బెడద ఎక్కువ ఉన్నందున అశుభ్రత వలన వ్యాధులు ప్రబలుతాయని ప్రజల క్షేమం కొరకు మీ ముందుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికి చెప్పిన హామీని,ఇచ్చిన మాటలు నిలబెట్టుకోవాలని ఇక్కడ ప్రజలు మాట్లాడుతూ పిల్లలు స్కూల్ కి వెళ్లడానికి, ప్రజలు నడవడానికి, వీధిలైట్లు కూడా సరిగ్గా లేనందు వలన నీటిలో పాములు,తేళ్లు సంచరించడం పై భైభ్రాంతులకు గురి అవుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అందరూ మాపై దయవుంచి ఈ చిన్నపాటి సహాయం చేసి ఆదుకుంటారని ఈ కాలనీ ప్రజలు కోరుకుంటున్నారు.

# ఎర్రబస్సు బ్యూటీ.. వాటీజ్ దిస్ బూట్స్ బూట్స్ బేబి



స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్.. మంచు విష్ణు.. కళ్యాణ్ రామ్ లాంటి హీరోల సరసన నాయికగా నటించింది కేథరిన్. యువహీరోలకు కేథరిన్ బెస్ట్ ఛాయిస్ గా మారింది. అటు తమిళం మలయాళంలోనూ ఈ హాట్ గాళ్ నటిస్తోంది. విష్ణు మంచు సరసన దాసరి తెరకెక్కించిన ఎర్రబస్సులో నటించింది. ఆ సమయంలో కేథరిన్ మంచి నటి అని దాసరి పొగిడేసిన సంగతి తెలిసిందే. బన్ని సరసన 'సరైనోడు' చిత్రంలో లేడీ ఎమ్మెల్యేగా నటించి ఆకట్టుకుంది ఈ మలయాళీ బ్యూటీ. బెల్లంకొండ సరసన 'జయ జానకి నాయక' చిత్రంలోనూ నటించి మెప్పించింది. కానీ తెలుగులో పెద్ద రేంజు అవకాశాలేవీ రాలేదు. ఆ క్రమంలోనే కెరీర్ పరంగా కొంత గ్యాప్ వచ్చింది. కళ్యాణ్ రామ్ సరసన 'బింబిసార' అనే పునర్జన్మల నేపథ్యంలోని ఫాంటసీ డ్రామాలో ప్రస్తుతం నటిస్తోంది. ఇంతకుముందు ఈ సినిమా ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్ రిలీజై ఆకట్టుకుంది.సినిమాలతో కంటే ఇటీవల సోషల్ మీడియాల్లోనే ఎక్కువగా ఆకట్టుకుంటోంది. ఇంతకుముందు సెకండ్ వేవ్ సమయంలో రోగులకు అవసరమయ్యే ప్రచార సేవల్ని బాధ్యతగా ఎంచుకుంది. సామాజిక సేవలోనూ పాల్గొని ఎందరినో ఆదుకుంది.లేటెస్ట్ గా మరోసారి కేథరిన్ మరో హాట్ ఫోటోషూట్ తో అభిమానులకు టచ్ లోకి వచ్చింది. ఈసారి కిల్లర్ లుక్ తో మైండ్ బ్లాక్ చేసింది ఈ బ్యూటీ. రకరకాల డిజైనర్ దుస్తుల్లో కేథరిన్ ఎంతో హాట్ గా దర్శనమిస్తోంది. స్టైలిష్ డార్క్ ఎల్లో డిజైనర్ డ్రెస్ లో చురకత్తిలా కనిపిస్తున్న ఫోటోని కేథరిన్ షేర్ చేయగా వైరల్ గా మారింది. ఇక కేథరిన్ పై ఫోటోషూట్ కి సంబంధించిన వీడియో కూడా ఎంతో స్పెషల్ గా అలరిస్తోంది. కేథరిన్ తన కాళ్లకు బ్లాక్ కలర్ బూట్స్ ని ధరించి కనిపించింది. దీనికి బూట్స్ బూట్స్ బేబి! అన్న ట్యాగ్ లైన్ ని ఇచ్చిన తీరును బట్టి ప్రఖ్యాత డిజైనర్ దుస్తుల బ్రాండ్ కి అలాగే బూట్స్ కంపెనీకి ప్రమోషన్ చేస్తోందని అర్థమవుతోంది. ఇక కేథరిన్ లో బ్రైట్ నెస్ ని మెచ్చి ఇటీవల బన్ని మరో ఛాన్సిచ్చేందుకు రెడీగా ఉన్నారని కూడా ప్రచారమైంది.కార్తీ నటించిన 'మద్రాస్' తెలుగు అనువాదం త్వరలో విడుదలకు సిద్ధమవుతోంది. తమిళంలో విడుదలై ఘన విజయం సాధించిన మద్రాస్ సినిమాను ఇప్పుడు తెలుగు ఆడియెన్ కి ట్రీటివ్వబోతంది.

# 'భీష్మ' లో అంత చేసినా 'పుష్ప' కోసం పాట్లు

స్టార్ హీరోయిన్ అవ్వాలి అంటే కేవలం నటనలో లేదా అందంలో ఉంటే సరిపోదు. ఖచ్చితంగా అన్ని విషయాల్లో కూడా ఉంటేనే స్టార్ గా గుర్తింపు దక్కించుకోవడం జరుగుతుంది. ప్రస్తుతం టాలీవుడ్ లో టాప్ స్టార్ హీరోయిన్ గా దూసుకు పోతున్న ముద్దుగుమ్మ రష్మిక మందన్నా. ఈ అమ్మడు టాలీవుడ్ లోనే కాకుండా బాలీవుడ్ మరియు కోలీవుడ్ లో కూడా వరుసగా సినిమాలు చేస్తూ దూసుకు పోతుంది. నటనతో పాటు డాన్స్ లు కూడా ఇరుగదీస్తుంది అంటూ భీష్మ సినిమాలో ఈమె చేసిన డాన్స్ తో మంచి పేరును కూడా దక్కించుకుంది. భీష్మలో ఆమె కూర్చుని వేసే స్టెప్ ను ఎంతో మంది ప్రయత్నించి కూడా విఫలం అయ్యారు. కాని రష్మిక మాత్రం సింపుల్ గా వేసేసింది.భీష్మ సినిమాలో డాన్స్ తో అదరగొట్టినా కూడా పుష్ప సినిమాలో అల్లు అర్జున్ తో డాన్స్ అనేప్పటికి మళ్లీ కథ మొదలు అయినట్లుగా డాన్స్ క్లాస్ లకు వెళ్తుందట. రష్మిక మందన్నా ప్రస్తుతం వ్యక్తిగత ట్రైనర్ వద్ద డాన్స్ ను ప్రాక్టీస్ చేస్తుంది అంటూ మీడియా వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. అల్లు అర్జున్ ను డాన్స్ ల్లో అందుకోవడం అంటే కాస్త కష్టమే. అందుకే సాధ్యం అయినంత వరకు ఆయనకు దరిదాపుగా వేసేందుకు ప్రయత్నిస్తాను అన్నట్లుగా రష్మిక సన్నిహితుల వద్ద చెబుతుందట.రష్మిక మందన్నా కేవలం పుష్ప లో మాత్రమే కాకుండా తెలుగు లో పలు సినిమాలు ఈమె ముందు ఉన్నాయి. మరో వైపు హిందీలో అమితాబచ్చన్ తో కలిసి ఒక సినిమాను ఈమె చేస్తున్న విషయం తెల్సిందే. తమిళంలో స్టార్ హీరోలకు కూడా ఈమె మోస్ట్ వాంటెడ్ గా మారిపోయింది. ప్రస్తుతం ఒక స్టార్ హీరోకు జోడీగా నటించేందుకు ఈ అమ్మడు రెడీ అవుతున్న విషయం తమిళ మీడియా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. భారీ అంచనాలున్న ఈ సినిమా లు సక్సెస్ అయితే పాన్ ఇండియా స్టార్ హీరోయిన్ గా రష్మిక పేరు దక్కించుకోవడం ఖాయం.



# బుచ్చి బాబు ఎందుకు ఇంత కన్ఫ్యూజన్?

ట్యాలెంటెడ్ డైరెక్టర్ సుకుమార్ శిష్యుడిగా ఇండస్ట్రీకి ఉప్పెన సినిమాతో పరిచయం అయిన బుచ్చిబాబు తదుపరి సినిమా విషయంలో క్లారిటీ లేకుండా ఉంది. ఉప్పెన సూపర్ హిట్ అయిన నేపథ్యంలో ఆయన్ను ఆఫర్లు ముంచెత్తాయి. కాని ఆయన మాత్రం చాలా ఆచి తూచి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాడు. ఉప్పెన సినిమాకు ముందే ఎన్టీఆర్ తో బుచ్చిబాబుకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఉప్పెన సక్సెస్ తో ఎన్టీఆర్ సినిమా చేద్దామని బుచ్చి బాబు తో అన్నాడట. దాంతో ఎన్టీఆర్ కోసం బుచ్చి బాబు స్క్రిప్ట్ రెడీ చేస్తున్నాడు అంటూ వార్తలు వచ్చిన విషయం తెల్సిందే.ఎన్టీఆర్ ప్రస్తుతం కమిట్ అయ్యి ఉన్న సినిమాలు పూర్తి చేయడానికి చాలా సమయం పట్టేలా ఉంది. అందుకే ఎన్టీఆర్ తో కంటే ముందు యంగ్ హీరో వైష్ణవ్ తేజ్ తోనే మళ్లీ సినిమా చేయాలని బుచ్చిబాబు ప్లాన్ చేస్తున్నాడనే వార్తలు కూడా వచ్చాయి. అయితే ఉప్పెన తర్వాత బ్యాక్ టు బ్యాక్ అన్నట్లుగా వైష్ణవ్ కూడా రెండు మూడు సినిమాలు కమిట్ అయ్యాడు. కనుక ఆ సినిమాలు పూర్తి అయ్యే వరకు బుచ్చి బాబు తో సినిమాను వైష్ణవ్ తేజ్ చేసే అవకాశం లేదు. కనుక బుచ్చి బాబు తదుపరి సినిమా ఏంటా అంటూ మళ్లీ చర్చ మొదలు అయ్యింది.తాజాగా ఇండస్ట్రీ వర్గాల్లో అందుతున్న సమాచారం ప్రకారం ఒక యంగ్ హీరోకు బుచ్చి బాబు కథ చెప్పాడని.. ఆయన ఓకే చెప్పాడని.. అతి త్వరలోనే వీరి కాంబోలో సినిమా పట్టాలెక్కబోతుంది అంటూ వార్తలు వస్తున్నాయి. ఆ యంగ్ హీరో ఎవరు అనే విషయంలో స్పష్టత లేదు కాని బుచ్చి బాబు కొత్త సినిమా కు రంగం సిద్ధం అయ్యింది.. ఒక యంగ్ హీరో తో ఈ ఏడాది చివరి వరకు సినిమాను పట్టాలెక్కించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఇప్పటి వరకు బుచ్చి బాబు సినిమాను మొదలు పెట్టలేక పోవడం పై కొందరు పెదవి విరుస్తున్నారు.ఉప్పెనతో వచ్చిన సక్సెస్ ను క్యాష్ చేసుకుని వెంటనే సినిమా చేసి ఉంటే ఖచ్చితంగా మంచి బజ్ ఉండేది. కాని బుచ్చి బాబు కన్ఫ్యూజ్ అవుతూ కొత్త ప్రాజెక్ట్ ను ఎంపిక చేసుకోవడంలో ఇబ్బంది పడుతున్నట్లుగా విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సూపర్ హిట్ పడ్డా కూడా వెంటనే సినిమాను చేయక పోవడం కూడా గురువు నుండి బుచ్చి బాబు నేర్చుకున్నాడా అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. రంగస్థలం తర్వాత సుకుమార్ ఇప్పటి వరకు సినిమాను విడుదల చేయలేక పోయాడు. అందుకే గురువుకు తగ్గ శిష్యుడు అన్నట్లుగా కామెంట్స్ వినిపిస్తున్నాయి.



# మహేష్ కు ఇద్దరితో రొమాన్స్ తప్పదట

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా ప్రస్తుతం రూపొందుతున్న సర్కారు వారి పాట షూటింగ్ ముగింపు దశకు వచ్చింది. సర్కారు వారి పాట సినిమాను ముగించిన వెంటనే త్రివిక్రమ్ దర్శకత్వంలో సినిమాను చేసేందుకు గాను మహేష్ ఓకే చెప్పాడు అనేది ఇండస్ట్రీ వర్గాల టాక్. మహేష్ బాబు మరియు త్రివిక్రమ్ ల కాంబోలో రూపొందబోతున్న సినిమాను అక్టోబర్ లో మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయి అంటూ మొదటి నుండి వార్తలు వస్తున్నాయి. సంక్రాంతికి సర్కారు వారి పాట సినిమాను విడుదల చేయబోతుండగా త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందబోతున్న సినిమాను వచ్చే ఏడాది సమ్మర్ లో విడుదల చేయాలని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది.సమ్మర్ లో ఈ సినిమాను విడుదల చేసేందుకు గాను చాలా స్పీడ్ గా షూటింగ్ చేస్తారని చెబుతున్నారు. ఈ సినిమాలో ఇప్పటికే పూజా హెగ్డేను హీరోయిన్ గా ఎంపిక చేశారనే వార్తలు వస్తున్నాయి. త్రివిక్రమ్ సినిమా అంటే ఇద్దరు హీరోయిన్స్ ఖచ్చితంగా ఉంటారు. ఈ మధ్య కాలంలో త్రివిక్రమ్ నుండి వచ్చిన దాదాపు అన్ని సినిమాల్లో కూడా హీరోయిన్ లు ఇద్దరు నటించారు. చివరగా వచ్చిన అల వైకుంఠపురంలో కూడా ఇద్దరు హీరోయిన్స్ నటించారు. కనుక మహేష్ బాబుతో చేయబోతున్న సినిమాను కూడా ఇద్దరు హీరోయిన్స్ తో చేయబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి.మహేష్ బాబు సినిమాల్లో ఎక్కువ శాతం ఒక్క హీరోయిన్ మాత్రమే ఉంటుంది. కాని ఈసారి మాత్రం త్రివిక్రమ్ సెంటిమెంట్ కారణంగా మహేష్ బాబు ఇద్దరు ముద్దుగుమ్మలతో రొమాన్స్ చేయక తప్పదు అన్నట్లుగా ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. మహేష్ బాబు తో త్రివిక్రమ్ చేయబోతున్న సినిమా కు అతడే పార్థు అనే టైటిల్ పరిశీలిస్తున్నారు అనేది టాక్. అతి త్వరలోనే సినిమా నుండి కీలక అప్డేట్ రాబోతుంది అంటూ వార్తలు వస్తున్నాయి.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**